


www.epapersamayam.com APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక   తెలుగు దినపత్రిక

SAMAYAM

సంపుటి : 18 | సంచిక : 197 | ఎడిటర్ : విక్రం కుమార్ | బుధవారం 26 మార్చి 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 8 | వెల: రూ.5


## ఎస్ఎల్‌బీసీ సొరంగంలో మరో మృతదేహం వెలికితీత



- అనుమానిత ప్రాంతాల కంటే ముందే గుర్తింపు
- మృతుడు యూపీకి చెందిన ప్రాజెక్టు ఇంజినీర్ మనోజ్‌కుమార్

సమయం న్యూస్, అమ్రాబాద్ : శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) సొరంగంలో మరో మృతదేహాన్ని వెలికితీశారు. ఫిబ్రవరి 22న జరిగిన సొరంగ ప్రమాదంలో 8 మంది కార్మికులు చిక్కుకున్న సంగతి తెలిసిందే. మార్చి 9న గురుప్రీత్‌సింగ్ మృతదేహాన్ని కనుగొన్నారు. దేశంలోనే నైపుణ్యం కలిగిన 12 సంస్థల బృందాలు సహాయక చర్యలు చేపడుతున్నాయి. సొరంగంలో లోకో రైలు డబ్బాల

తరువాయి 2లో

## 30న.. సాయంత్రం ఆరింటికి..

- సన్న బియ్యం పథకం ప్రారంభానికి ముహూర్తం ఖరారు
- హుజూర్‌నగర్ సభలో లాంఛనంగా పంపిణీ చేయనున్న సీఎం రేవంత్‌రెడ్డి
- ఏప్రిల్ 1 నుంచి అన్ని రేషన్ దుకాణాల్లో పంపిణీ



**సమయం న్యూస్, హైదరాబాద్:** పేదలకు సన్నబియ్యం పంపిణీ పథకం ముహూర్తం అధికారికంగా ఖరారైంది. ఉగాది పర్వదినమైన 30వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రం దీనికి వేదిక కానుంది. ఆదివారం సాయంత్రం 6 గంటలకు అక్కడ జరిగే బహిరంగ సభలో సన్న బియ్యం పంపిణీని సీఎం లాంఛనంగా ప్రారంభిస్తారు. ఇందుకోసం 20 మంది రేషన్ కార్డుదారుల్ని ప్రాథమికంగా గుర్తించారు. సుమారు 10 మందికి రేవంత్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేతులమీదుగా సన్న బియ్యాన్ని అందిస్తారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని రేషన్ దుకాణాల్లో సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తారని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

తరువాయి 2లో



## ప్రసాదాలపై జీఎస్టీ మినహాయింపు

- నూతన ఐ.టి.బిల్లుపై వర్షా కాల సమావేశాల్లో చర్చ: నిర్మల
- ఆర్థిక బిల్లుకు లోక్‌సభ ఆమోదం

**సమయం న్యూస్, దిల్లీ:** వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) నుంచి ప్రసాదాలను మినహాయిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్ సభలో వెల్లడించారు. ఆలయాలు, ప్రార్థన మందిరాల్లో విక్రయించే ప్రసాదా లకు ఈ పన్ను వర్తించబోదని స్పష్టంచేశారు. 2025 ఆర్థిక బిల్లుపై మంగళవారం లోక్‌సభలో జరిగిన చర్చకు ఆమె సమా ధానమిచ్చారు. నూతన ఆదాయపు పన్ను (ఐ.టి.) బిల్లుపై చర్చ పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో జరగనుందని తెలిపారు. ఐ.టి. బిల్లును ప్రస్తుతం పార్లమెంటు సెలెక్ట్ కమిటీ పరిశీలిస్తోందని, తదుపరి సమావేశాల తొలిరోజున అది తన నివేదికను

తరువాయి 2లో



## భూముల అమ్మకంతో హైదరాబాద్ పరిస్థితి సంక్లిష్టం

- ప్రకృతిని సంరక్షించాలి: ఎంపీ లక్ష్మణ్

**సమయం న్యూస్, దిల్లీ:** ఒక వైపు వరదలు, మరోవైపు కాంక్రీట్ జంగిల్‌గా మారిన హైదరాబాద్‌లో ప్రకృతిని సంరక్షించడం వదిలేసి రాష్ట్ర ప్రభుత్వం ఉన్న భూములను కూడా అమ్మేస్తోందని భాజపా ఎంపీ కె.లక్ష్మణ్ ఆరోపించారు. ఆయన మంగళవారం రాజ్యసభలో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సవరణ బిల్లుపై జరిగిన చర్చలో మాట్లాడారు. ‘‘హైదరాబాద్‌లో 1908 నుంచి అయిదేళ్ల క్రితం వరకు భారీ వరదలు వచ్చాయి. దానివల్ల వేలమంది ముంపునకు

తరువాయి 2లో

## కలెక్టర్లూ.. అధికార దర్పం వద్దు

- అన్నింటికన్నా ప్రజలే మనకు ముందు
- సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనే మన ప్రభుత్వానికి మూలస్తంభాలు
- ఏప్రిల్‌లో మెగా డీఎస్సీ.. లోపాల్లేకుండా నిర్వహించాలి
- మే నెలలో ‘తల్లికి వందనం’
- అనకాపల్లి, రామాయపట్నంలో కొత్త టౌన్‌షిప్‌లు
- కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు

2లో






## తెలంగాణకు బీవైడీ!

- భారీ పెట్టుబడుల ప్రణాళిక
- హైదరాబాద్ సమీపంలో విద్యుత్తు కార్ల యూనిట్

**సమయం న్యూస్, హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రానికి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు రాబోతోంది. చైనా విద్యుత్తు కార్ల దిగ్గజ సంస్థ బీవైడీ, హైదరాబాద్ సమీపంలో విద్యుత్తు కార్ల యూనిట్ స్థాపించేందుకు సిద్ధమవుతున్నట్లు అత్యంత విశ్వసనీయంగా తెలిసింది. దీనిపై ఈ సంస్థ కొంతకాలంగా రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు సాగిస్తూ.. ఇటీవల తుది నిర్ణయాన్ని తెలియజేసినట్లు సంబంధిత వర్గాలు వివరించాయి. ఈ ప్రాజెక్టుకు అవసరమైన భూమి

తరువాయి 2లో



## ఉచిత వైద్యం నిరాకరిస్తే ఆసుపత్రిని ఎయిమ్స్‌కు అప్పగిస్తాం

* దిల్లీలోని ఇంద్రప్రస్థ అపోలో హాస్పిటల్‌కు సుప్రీంకోర్టు హెచ్చరిక
* 15 ఎకరాల లీజు ఒప్పందం 2023లో ముగిశాక ఏం చర్యలు తీసుకున్నారు?
* కేంద్రం, దిల్లీ ప్రభుత్వాలను ప్రశ్నించిన ధర్మాసనం
* నాలుగు వారాలకు కేసు వాయిదా

2లో

## వివేకా హత్య కేసు నుంచి తప్పించుకునేందుకు అవినాష్‌రెడ్డి కుట్ర



- ఆయన ప్రోద్బలంతో కృష్ణారెడ్డి తప్పుడు ఫిర్యాదు
- సీబీఐని, వివేకా కుటుంబసభ్యులను భయపెట్టాలని చూశారు
- దర్యాప్తును నిర్వీర్యం చేసేందుకు కొత్త కథ అల్లారు
- సుప్రీంకోర్టులో అదనపు వివరాలు సమర్పించిన రాష్ట్ర ప్రభుత్వం


అమరావతి: మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు దర్యాప్తును నిర్వీర్యం చేసి, ఆ కేసు నుంచి తప్పించుకునేందుకు వైకాపా ఎంపీ అవినాష్‌రెడ్డి ప్రోద్బలంతోనే ఎంవీ కృష్ణారెడ్డి.. సీబీఐ దర్యాప్తు అధికారి, వివేకా అల్లుడు, కుమార్తెపై తప్పుడు ఫిర్యాదు చేశారని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు నివేదించింది. సీబీఐ దర్యాప్తునకు భంగం

తరువాయి 2లో

## ఐటీ, అడ్వాన్స్‌డ్ కోర్సుల్లో యువతకు నైపుణ్య శిక్షణ

- మంత్రి లోకేశ్ సమక్షంలో సిస్కోతో నైపుణ్యాభివృద్ధి సంస్థ ఒప్పందం

2లో



# తెలంగాణకు బీవైడీ!

(మొదటిపేజీ తరువాయి)

కేటాయించడంతో పాటు, అన్ని రకాలుగా మద్దతు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఆ సంస్థకు హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది.

*** మూడు ప్రాంతాల పరిశీలన**

హైదరాబాద్ పరిసరాల్లో యూనిట్ ఏర్పాటుకు అనువైన మూడు ప్రదేశాలను బీవైడీకి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ మూడింటినీ ఆ సంస్థ ప్రతినిధులు పరిశీలిస్తున్నారు. ప్రదేశంపై తుది నిర్ణయానికి రాగానే, ప్రాజెక్టుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకునే అవకాశం ఉంది. ఇది కార్యరూపం దాల్చితే విద్యుత్తు కార్ల విభాగంలో అతిపెద్ద ప్రైవేటు రంగ ప్రాజెక్టును, భారీ పెట్టుబడిని దక్కించుకున్న ఘనత తెలంగాణ రాష్ట్రానికి దక్కుతుంది. దీంతో పాటు విద్యుత్తు కార్ల విడిభాగాలు ఉత్పత్తి చేసే అనుబంధ యూనిట్లూ దీనికి సమీపంలో ఏర్పాటయ్యే అవకాశాలుంటాయి. తద్వారా విద్యుత్తు వాహనాల క్లస్టర్ హైదరాబాద్ సమీపంలో రూపుదిద్దుకున్నట్లు అవుతుంది.

*** దేశంలో సంస్థకు తొలి యూనిట్ ఇదే**

బీవైడీ కొన్నేళ్లుగా భారత్‌లో కార్యకలాపాలు సాగిస్తున్నా, ఇక్కడ సొంత యూనిట్లు లేవు. ప్రస్తుతం బీవైడీ విద్యుత్తు కార్లను చైనా నుంచి మనదేశానికి తీసుకువచ్చి విక్రయిస్తోంది. ఇందుకోసం అధిక దిగుమతి సుంకాలు చెల్లించాల్సి రావడంతో, ప్రస్తుతం ఈ కార్ల ధర ఎక్కువగా ఉంది. ఫలితంగా ఆశించిన రీతిలో అమ్మకాలు చేయలేకపోతోంది. విద్యుత్తు కార్లను మనదేశంలో ఉత్పత్తి చేస్తే ధర తగ్గుతుంది. తద్వారా అమ్మకాలు గణనీయంగా పెంచుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. మనదేశంలో సొంత యూనిట్ ఏర్పాటు చేసేందుకు రెండేళ్లుగా బీవైడీ కసరత్తు చేస్తోంది. కాకపోతే చైనా పెట్టుబడులను అనుమతించే విషయంలో కేంద్ర ప్రభుత్వ నిబంధనలు కఠినంగా ఉండటంతో ఇప్పటివరకు సాధ్యం కాలేదు. తాజాగా కేంద్ర ప్రభుత్వం కొంత వెసులుబాటు కల్పించడంతో, బీవైడీ ప్రాజెక్టుకు మార్గం సుగమం అయినట్లు తెలుస్తోంది. హైదరాబాద్ కేంద్రంగా విద్యుత్తు బస్సుల కార్యకలాపాలు సాగిస్తున్న ఎంఈఐఎల్ గ్రూపు సంస్థ ఒలెక్ట్రా గ్రీన్‌టెక్‌తో ఎన్నో ఏళ్లుగా బీవైడీకి సాంకేతిక భాగస్వామ్యం ఉంది. బీవైడీ టెక్నాలజీతోనే విద్యుత్తు బస్సులను ఉత్పత్తి చేసి, దేశవ్యాప్తంగా ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ సరఫరా చేస్తోంది. తన విద్యుత్తు కార్ల యూనిట్ ఏర్పాటుకు తెలంగాణ రాష్ట్రాన్ని బీవైడీ ఎంచుకోడానికి ఇదీ ఒక కారణమని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.


*** బ్యాటరీ ప్లాంట్ కూడా**

మనదేశంలో కార్ల అసెంబ్లింగ్ ప్లాంటుతో పాటు 20 గిగావాట్ల బ్యాటరీ ప్లాంట్ ఏర్పాటు చేయాలనేది బీవైడీ ప్రణాళికగా ఉంది. అయిదు నుంచి ఏడేళ్లలో ఏటా 6 లక్షల విద్యుత్తు కార్ల ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించే స్థాయికి తన కార్యకలాపాలను విస్తరించాలని ఈ సంస్థ భావిస్తోంది. ఇందుకోసం దశల వారీగా భారీ పెట్టుబడి పెట్టేందుకు బీవైడీ సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. కార్యకలాపాల్లో అమెరికా విద్యుత్తు కార్ల దిగ్గజం టెస్లాను బీవైడీ మించుతోంది. గతేడాది టెస్లా ఆదాయం 97.7 బిలియన్ డాలర్లు (సుమారు రూ.8.40 లక్షల కోట్లు) అయితే, బీవైడీ ఆదాయం 107 బి. డాలర్లు/సుమారు రూ.9.20 లక్షల కోట్లు కావడం గమనార్హం. చైనా, ఐరోపా దేశాల్లో టెస్లా అమ్మకాలు తగ్గుతుంటే, బీవైడీ అమ్మకాలు పెరుగుతున్నాయి. కేవలం 5 నుంచి 8 నిమిషాల వ్యవధిలోనే విద్యుత్తు కార్ల బ్యాటరీని పూర్తిగా ఛార్జి చేయగలిగే 1 మెగావాట్ ఫ్లాష్ ఛార్జర్‌ను ఈ సంస్థ ఇటీవల విడుదల చేసింది. దీంతో ఒకసారి ఛార్జి చేసి 400 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయొచ్చు. విద్యుత్తు వాహనాల తీరుతెన్నులను ఈ టెక్నాలజీ సమూలంగా మార్చివేస్తుందని అంచనా వేస్తున్నారు.

# ఎస్ఎల్‌బీసీ సొరంగంలో మరో మృతదేహం వెలికితీత

(మొదటిపేజీ తరువాయి)

వద్ద సోమవారం అర్ధరాత్రి పొక్లెయిన్ సాయంతో మట్టిని తొలగిస్తుండగా దుర్వాసన రావడాన్ని బట్టి మరో మృతదేహం ఆనవాళ్లను గుర్తించారు. మంగళవారం తెల్లవారుజాము నుంచి సహాయక చర్యలు ప్రారంభించి మధ్యాహ్నం ఒకటిన్నర ప్రాంతంలో లోకో రైలులో మృతదేహాన్ని టన్నెల్ ముఖద్వారం వద్దకు తీసుకొచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ సంతోష్ సమక్షంలో ప్రత్యేక అంబులెన్సులో నాగర్‌కర్నూల్ జనరల్ ఆసుపత్రికి తరలించారు. మృతుడిని ప్రాజెక్టు ఇంజినీర్ మనోజ్‌కుమార్‌గా గుర్తించినట్లు కలెక్టర్ ప్రకటించారు.మృతుడి స్వగ్రామం ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఉన్నావ్ జిల్లా బాంగర్‌మవు. సొరంగ నిర్మాణసంస్థ జేపీ కంపెనీలో 2009 నుంచి పనిచేస్తున్నారు.



సొరంగంలో అనుమానిత ప్రదేశాలకు ముందుభాగంలోనే అతని మృతదేహాన్ని గుర్తించారు. టన్నెల్ పైకప్పు కూలినచోట 5 ప్రాంతాలను గుర్తించి తవ్వకాలు చేపడుతున్నారు. తర్వాత డీ1, డీ2 ప్రాంతాలపై దృష్టి సారించారు. ఈ నెల 9న డీ2 ప్రాంతంలో గుర్‌ప్రీత్‌సింగ్ మృతదేహం లభ్యమైంది. అదేక్రమంలో డీ1 దగ్గర, డీ2 పరిసరాల్లో అన్వేషణ సాగిస్తూ టన్నెల్ బోర్ మిషన్ (టీబీఎం) శకలాలను, మట్టి, శిథిలాలను తొలగించినా ఆచూకీ దొరకలేదు. టీబీఎంకు అనుసంధానంగా నడిచే లోకో ట్రైన్ వద్ద అనూహ్యంగా మనోజ్‌కుమార్ మృతదేహాన్ని గుర్తించారు. డీ1, డీ2 ప్రాంతాలకు సుమారు 200 మీటర్ల ముందుభాగంలోనే లభ్యమవడం గమనార్హం. సొరంగంలో 13.65 కి.మీ. వద్ద మృతదేహం వెలికితీశారు. పోస్టుమార్టం అనంతరం.. రెవెన్యూ, వైద్య, పోలీసు శాఖల నుంచి ఒక్కొక్కరిని అంబులెన్సుతో పాటు పంపించి స్వగ్రామంలో మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని కలెక్టర్ తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి రూ.25 లక్షల ఆర్థికసాయం అందించనున్నట్లు వెల్లడించారు. ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి చెక్కును వెంటవెళ్లే సిబ్బందికి అందజేశారు. మృతుడికి భార్య స్వర్ణలత, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

**సహాయ చర్యలు ముమ్మరం..**

సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు సహాయ చర్యలను ముమ్మరం చేశామని.. ఏప్రిల్ 10 నాటికి మిగిలిన ఆరుగురి ఆచూకీని గుర్తించే అవకాశం ఉన్నట్లు సింగరేణి జనరల్ మేనేజర్ దేబులాల్ బైద్య పేర్కొన్నారు. కన్వేయర్ బెల్టు నుంచి 60 మీటర్ల వరకు ఇప్పటికే మట్టిని తొలగించామని, మరో 253 మీటర్ల వరకు మట్టిని తొలగిస్తే ఫలితం ఉంటుందన్న ఆశాభావం వ్యక్తంచేశారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి, హైడ్రా తదితర ఏజెన్సీల సిబ్బంది నిరంతరం సహాయక చర్యలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

# కలెక్టర్లూ.. అధికార దర్పం వద్దు

అమరావతి : జిల్లాల ప్రగతి బాధ్యత కలెక్టర్లదేనని.. ప్రజలే ముందు అనే భావనతో ప్రతి ఒక్కరూ పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. 'రాష్ట్రపాలనపై ఒక ముఖ్యమంత్రి ఎలా ప్రగాఢ ముద్ర వేస్తారో.. అలాగే జిల్లా కలెక్టర్‌గా మీరు చేసే పనులతో వచ్చే ఇమేజ్ కూడా మీకు శాశ్వతంగా నిలిచిపోతుంది. మీ హయాంలో ఏం సాధించారనేదే ముఖ్యం. మేం కలెక్టర్లం, గది నుంచి బయటకు రాలేమనే అధికార దర్పం వద్దు. అన్నీ తెలుసనే అహం వస్తే.. నేర్చుకోవడం ఆగిపోతుంది' అని నిర్దేశించారు. సచివాలయంలో మంగళవారం ప్రారంభమైన కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు కీలకోపన్యాసం చేశారు. 'సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనే కూటమి ప్రభుత్వానికి మూడు స్తంభాలు. విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని గాడిన పెట్టాలి. రూ.9.74 లక్షల కోట్ల అప్పులు, వాటికి వడ్డీలు కట్టాలి. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలి. కలెక్టర్లు చేసే ప్రతి పనికి కొలమానం ఉంటుంది. ప్రజల సంతృప్తే దానికి ముఖ్యం. దీన్ని నిరంతరం సమీక్షిస్తున్నాం. 22 రకాల సేవలపై అభిప్రాయాలు సేకరిస్తున్నాం. అధికారుల్లో జవాబుదారీతనం తెస్తాం. మెరుగైన సేవలు అందేలా చూస్తాం.

*** అభివృద్ధిలో ప్రజల్ని భాగస్వాములను చేద్దాం**

అభివృద్ధిలో ప్రజల్ని భాగస్వాములుగా చేస్తే మెరుగైన ఫలితాలు వస్తాయి. వారి ఆదాయం పెరుగుతుంది. అమరావతి రాజధానికి 29 వేల



మంది రైతులు ముందుకొచ్చి 35 వేల ఎకరాలు ఇచ్చారు. వారికి అభివృద్ధి చేసిన స్థలాలిస్తున్నాం. ఆదాయం పెంచుతున్నాం. మిగిలిన భూముల అమ్మకం ద్వారా వచ్చే నిధులతో రహదారులు, ఇతర సౌకర్యాలు కల్పించి రాజధానిని అభివృద్ధి చేస్తున్నాం. అనకాపల్లి స్టీల్‌ప్లాంట్, రామాయపట్నం పోర్టుల్లోనూ ఇలాగే భూమి సమీకరించి, కొత్త టౌన్‌షిప్‌లు అభివృద్ధి చేస్తాం. అక్కడి ప్రజల ఆదాయం కూడా పెరుగుతుంది. భవిష్యత్తు అంతా క్వాంటం కంప్యూటింగ్‌దే. రాష్ట్రంలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేస్తాం. 2 లక్షల మంది ఏఐ నిపుణుల్ని తయారు చేస్తాం.

**కలెక్టర్లకు సూచనలు**

- భిక్ష ఇచ్చినట్లు కాకుండా.. పేదలకు సంక్షేమాన్ని గౌరవంగా అందించే బాధ్యతను తీసుకోవాలి.
- ఏప్రిల్‌లో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తాం. పాఠశాలలు తెరిచే నాటికి కొత్త ఉపాధ్యాయులు బడుల్లో చేరేలా చూడాలి.
- 20 లక్షల ఇళ్లపై సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేయాలి. అధిక సంఖ్యలో పెట్టించే బాధ్యత మీదే.
- 204 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశాం. తరచూ వెళ్లి వాటిని పర్యవేక్షించాలి.
- ప్రజల ఆహారపు అలవాట్లు మారుతున్నాయి. అందుకు అనుగుణంగా పంటలు సాగయ్యేలా చూడాలి.
- రాష్ట్రంలో వడగాలులతో ఒక్కరూ మరణించడానికి వీల్లేదు. ఎక్కడా నీళ్లు అందట్లేదనే మాట రాకూడదు. మీదే బాధ్యత.
- జీఎస్టీపై దృష్టి పెట్టాలి. ఎగవేతకు అవకాశం లేకుండా కఠినంగా వ్యవహరించాలి.
- ప్రాజెక్టు కేంద్రానిదైనా, రాష్ట్రానిదైనా పూర్తి చేయించాల్సింది మీరే. జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు వేగంగా సాగాలి. ఎవరి జోక్యంతోనూ ఆగకూడదు.
- నేను నిర్వహించినన్ని కలెక్టర్ సదస్సులు మరే ముఖ్యమంత్రీ పెట్టి ఉండరు. కలిసి కూర్చుని చర్చించుకుంటే మంచి ఫలితాలు వస్తాయనేదే దీనికి కారణం. జిల్లా పురోగతి బాధ్యత కలెక్టర్, ఇన్‌ఛార్జి మంత్రులదే.
- వ్యవసాయశాఖలో సిబ్బంది ఎక్కువ..పని తక్కువ

ఒకప్పుడు వ్యవసాయశాఖలో పని ఎక్కువ ఉండేది. ఇప్పుడు ఉద్యాన, పశుసంవర్ధకం పెరిగాయి. కానీ వ్యవసాయశాఖలోనే సిబ్బంది ఎక్కువగా, పని లేకుండా ఉన్నారు. ఇలాంటివి పునస్సమీక్ష చేయాలి. గ్రామ, వార్డు సచివాలయాల్లో 6 నుంచి 8మంది సిబ్బంది ఉండేలా హేతుబద్ధీకరిస్తున్నాం.

*** ఒక చిన్న మార్పు.. మీరూ ప్రయత్నించొచ్చు**

గత ప్రభుత్వంలో అసెంబ్లీ అంటే.. బూతులు తిట్టుకోవడమే. వినలేక ప్రజలు టీవీలు కూడా కట్టేసే పరిస్థితి ఉండేది. కూటమి ప్రభుత్వం వచ్చాక అర్థవంతమైన చర్చలు నిర్వహించాం. ప్రజాప్రతినిధులకు సాంస్కృతిక పోటీలు నిర్వహిద్దామని సభాపతి అయ్యన్నపాత్రుడు ఆలోచించారు. అందులో మంత్రులు, ఎమ్మెల్యేలు పోటాపోటీగా ఆడి, మంచి సందేశం ఇచ్చారు. మంత్రులు మనోహర్, అచ్చెన్నాయుడు తదితరులు ప్రతిభ చూపారు. ఇలాంటివి మీరూ ప్రయత్నించొచ్చు' అని చంద్రబాబు పేర్కొన్నారు.

## ఐటీ, అడ్వాన్స్‌డ్ కోర్సుల్లో యువతకు నైపుణ్య శిక్షణ

అమరావతి: రాష్ట్రంలో డిగ్రీ, ఇంజినీరింగ్, వృత్తి విద్య కోర్సులు చదువుతున్న విద్యార్థుల్లో ఐటీ, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ నైపుణ్యాలను పెంపొందించేందుకు సిస్కో సంస్థతో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఉండవల్లి నివాసంలో ఆ సంస్థల ప్రతినిధులు ఒప్పందాలపై సంతకాలు చేశారు. దీని ప్రకారం.. విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్యాలు పెంచేందుకు నెట్ వర్కింగ్, సైబర్ సెక్యూరిటీ, కృత్రిమ మేధ (ఏఐ)లాంటి విభాగాల్లో సిస్కో సంస్థ అత్యాధునిక కంటెంట్‌ను అందిస్తుంది. అధికారుల్లోనూ డిజిటల్ నైపుణ్యాలు పెంపొందిస్తుంది. విద్యార్థులకు వర్చువల్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌లను అందిస్తుంది. కోర్సుల జాబితాను ఉన్నత విద్యాశాఖ ఖరారు చేస్తుంది. 50 వేల మంది యువతకు శిక్షణ ఇస్తారు. సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ నైపుణ్యాలను అభివృద్ధి చేయాలన్న ఏపీ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా కార్యక్రమాలు కొనసాగుతాయి. కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ కార్యదర్శి కోన శశిధర్, నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండీ గణేశ్ కుమార్, సిస్కో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ దేద్రిచ్, గవర్నమెంట్ ఆపరేషన్స్ డైరెక్టర్ హరీష్ కృష్ణన్ పాల్గొన్నారు.

# 30న సాయంత్రం ఆరింటికి..

(మొదటిపేజీ తరువాయి)

వెల్లడించారు.

**2.82 కోట్ల మందికి ప్రయోజనం**

ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ కార్డుదారులకు పంపిణీకి నెలకు 1.701.80 లక్షల టన్నుల బియ్యం అవసరం. ఇప్పటివరకు దొడ్డు బియ్యం పంపిణీ చేస్తున్నారు. వాటి స్థానంలో సన్నబియ్యం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే 8 లక్షల టన్నుల సన్న బియ్యం సిద్ధంగా ఉంది. ఇది నాలుగైదు నెలలకు సరిపోతుంది. ప్రస్తుతం మిల్లింగ్ అవుతున్న ధాన్యంతో మరో నాలుగు నెలలకు సరిపడా బియ్యం వస్తుందని పౌరసరఫరాల శాఖ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్రంలో మొత్తం 91,19,466 రేషన్‌కార్డులు ఉన్నాయి. సన్న బియ్యం పంపిణీతో 2.82 కోట్ల మందికి ప్రయోజనం కలగనుంది. ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున అందిస్తారు. నెలకు అవసరమైన బియ్యంలో 50 శాతం ఇప్పటికే రేషన్ దుకాణాలకు చేరిందని పౌరసరఫరాలశాఖ వర్గాలు తెలిపాయి. మిగిలింది రెండు, మూడు రోజుల్లో చేరనున్నట్లు సమాచారం.

# భూముల అమ్మకంతో హైదరాబాద్ పరిస్థితి సంక్లిష్టం

(మొదటిపేజీ తరువాయి)

గురయ్యారు. ఎంతోమంది చనిపోయారు. ఎప్పుడు వరదలు వచ్చినా ప్రజలు ముంపునకు గురవాల్సి వస్తోంది. ఎన్నికల్లో ఎన్నో వాగ్దానాలు ఇచ్చి వచ్చిన ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయానికి కేటాయించిన 2003 ఎకరాల్లో 400 ఎకరాలను వేలం వేయడానికి నిర్ణయించింది. ఇది అటవీభూమి. రాష్ట్రం రూ.8లక్షల కోట్ల అప్పుల్లో ఉన్నందున హామీల అమలుకు భూమిని అమ్మక తప్పడం లేదని ముఖ్యమంత్రి చెబుతున్నారు. ఇలాంటి చర్యల వల్ల హైదరాబాద్ పరిస్థితి సంక్లిష్టంగా మారుతోంది'' అని లక్ష్మణ్ పేర్కొన్నారు.

# వివేకా హత్య కేసు నుంచి తప్పించుకునేందుకు అవినాష్‌రెడ్డి కుట్ర

(మొదటిపేజీ తరువాయి)

కలిగించడం, ట్రయల్ కోర్టులో వాదనలు వినిపించేందుకు కట్టుకథ అల్లడం, అవినాష్‌రెడ్డితో పాటు ఇతర నిందితులను రక్షించేందుకు, సీబీఐ అధికారులను, వివేకా కుటుంబసభ్యులను బెదిరించడం కోసం కృష్ణారెడ్డి ఈ పని చేశారని స్పష్టం చేసింది. వివేకా హత్య కేసులో ఆరోపణల నుంచి తప్పించుకునేందుకు కొందరు పోలీసు అధికారులతో కలిసి అవినాష్‌రెడ్డి కుట్ర పన్ని సీబీఐ, వివేకా కుటుంబసభ్యులపై తప్పుడు కేసు పెట్టించారని పేర్కొంది. ఈ కేసును మొదట దర్యాప్తు చేసిన సీఐ జి.రాజు వాంగ్మూలం, సాంకేతిక వివరాలు, పులివెందుల స్టేషన్ సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తే అవినాష్‌రెడ్డి మార్గదర్శకత్వంలో అప్పటి విశ్రాంత అదనపు ఎస్పీ రాజేశ్వరరెడ్డి, ఏఎస్సై రామకృష్ణారెడ్డి కేసును ఉద్దేశపూర్వకంగా తప్పుదోవ పట్టించారని పేర్కొంది. కేసు దర్యాప్తును రాజు చేయలేదని, దర్యాప్తు మొత్తం రాజేశ్వరరెడ్డి ప్రమేయంతో ఏఎస్సై రామకృష్ణారెడ్డి నివాసంలో జరిగిందని తెలిపింది. సాక్షులను ఏఎస్సై నివాసంలోనే విచారించి, తప్పుడు వాంగ్మూలాలు నమోదు చేశారని వెల్లడించింది. సీబీఐ అప్పటి ఎస్పీ రాంసింగ్, వివేకా కుమార్తె, అల్లుడిపై చేసిన ఆరోపణలకు కృష్ణారెడ్డి ఎలాంటి ఆధారాలను చూపలేదంది. ట్రయల్ కోర్టులో తమకు రక్షణగా ఉపయోగపడేలా కథనాన్ని అల్లారంది. దీని ఆధారంగా నమోదు చేసిన కేసు అబద్ధమని తేల్చిచెప్పింది. ఈ వివరాలతో రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంలో అప్లికేషన్ దాఖలు చేసింది. వివేకా హత్య కేసులో అవినాష్‌రెడ్డి, తదితర రాజకీయ నాయకుల ప్రమేయం ఉన్నట్లు వాంగ్మూలం ఇవ్వాలని సీబీఐ ఎస్పీ రాంసింగ్ తనను హింసించారని, వివేకా కుమార్తె సునీత, అల్లుడు రాజశేఖరరెడ్డి కూడా తనను ఒత్తిడి చేస్తున్నారంటూ పులివెందుల కోర్టులో వివేకానందరెడ్డి పీఏ ఎంవీ కృష్ణారెడ్డి ప్రైవేటు ఫిర్యాదు వేశారు. కోర్టు ఆదేశాల మేరకు పులివెందుల పోలీసులు రాంసింగ్, సునీత, నర్రెడ్డి రాజశేఖరరెడ్డిపై కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టేయాలని వారు హైకోర్టును ఆశ్రయించగా న్యాయస్థానం నిరాకరించింది. గతేడాది మే 10న హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సునీత, రాజశేఖరరెడ్డి సుప్రీంకోర్టులో అప్పీల్ చేశారు. సుప్రీంకోర్టు.. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. ఈ కేసు దర్యాప్తులో చోటుచేసుకున్న పరిణామాలు, ఫిర్యాదు వెనుక ఉన్న దురుద్దేశాలను పేర్కొంటూ పులివెందుల డీఎస్పీ బుక్కె మురళి పులివెందుల కోర్టులో తాజాగా దాఖలు చేసిన తుది నివేదికలోని వివరాలను కోర్టు ముందుంచేందుకు అనుమతించాలని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్లికేషన్ దాఖలు చేసింది. ఆ నివేదికలోని కీలకాంశాలను కోర్టు దృష్టికి తెచ్చింది.


# ప్రసాదాలపై జీఎస్టీ మినహాయింపు

(మొదటిపేజీ తరువాయి)

సమర్పించాల్సి ఉందని చెప్పారు. అందువల్ల దానిపై చర్చ వర్షాకాల సమావేశాల్లోనే ఉంటుందన్నారు. ప్రస్తుత చట్టంలోని అధ్యాయాలు, సెక్షన్లను తగ్గించింది. ప్రభుత్వం ప్రతిపాదించిన 35 సవరణలతో 2025 ఆర్థిక బిల్లును లోక్‌సభ ఆమోదించింది. ఆన్‌లైన్ ప్రకటనలపై 6% డిజిటల్ పన్నును రద్దు చేయడం వంటి సవరణలు దీనిలో ఉన్నాయి. ఆర్థిక బిల్లును రాజ్యసభ పరిశీలించి, ఆమోదించిన తర్వాత 202526 బడ్జెట్ ప్రక్రియ పూర్తయినట్లు అవుతుంది.

# పేదలకు ఉచిత వైద్యం నిరాకరిస్తే ఆసుపత్రిని ఎయిమ్స్‌కు అప్పగిస్తాం

దిల్లీ: ప్రభుత్వంతో కుదిరిన లీజు ఒప్పందం ప్రకారం ఆసుపత్రికి వచ్చే రోగుల్లో మూడింట ఒక వంతు మందికి, ఔట్ పేషెంట్ రోగుల్లో 40శాతం మందికి ఉచిత వైద్యం అందించాల్సిన బాధ్యత దిల్లీలోని ఇంద్రప్రస్థ అపోలో హాస్పిటల్‌కు ఉందని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. పేదలకు ఉచిత వైద్యాన్ని నిరాకరిస్తే ఆసుపత్రిని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్)కు అప్పగిస్తామని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్ ధర్మాసనం మంగళవారం హెచ్చరించింది. దిల్లీలోని అత్యంత ఖరీదైన ప్రాంతంలో 15 ఎకరాల భూమిని ప్రభుత్వం నుంచి నామమాత్రపు లీజుకు తీసుకుంటూ చేసుకున్న ఒప్పందం ప్రకారం ఇంద్రప్రస్థ అపోలో హాస్పిటల్‌లో పేదలకు ఉచిత వైద్యం అందించాల్సి ఉన్నా దానిని ఉల్లంఘిస్తున్నట్లు ధర్మాసనం పేర్కొంది. లాభ, నష్ట రహిత విధానంలో నడపాల్సిన ఆసుపత్రిని పూర్తిగా వ్యాపార సంస్థగా మార్చేశారని, ఇక్కడ పేదలకు వైద్యం అందుకోలేనంత ఖరీదైన వ్యవహారంగా మారిందని ఆక్షేపించింది. అపోలో హాస్పిటల్ నిర్వహణ సంస్థ... ఇంద్రప్రస్థ మెడికల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఎంసీఎల్) తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ....ఈ ఆసుపత్రిలో దిల్లీ ప్రభుత్వం కూడా భాగస్వామి అని, దానికి 26శాతం వాటా ఉందని తెలిపారు. ఆ మేరకు ప్రభుత్వానికి ఆదాయంలో వాటా వెళ్తోందని వెల్లడించారు. 'పేద రోగుల సంరక్షణను పట్టించుకోకుండా దిల్లీ ప్రభుత్వం ఆదాయం పొందుతున్నట్లయితే అది అత్యంత దురదృష్టకరమ'ని జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వంతో చేసుకున్న 30ఏళ్ల లీజు ఒప్పందం 2023తో ముగిసిందని, ఈ ఒప్పందాన్ని పునరుద్ధరించారా లేదా అన్న విషయాన్ని కేంద్రం, దిల్లీ ప్రభుత్వం ధర్మాసనానికి తెలియజేయాలని ఆదేశించారు.



## CMRF చెక్కులను పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే

**సమయం న్యూస్:** శంకరంపేట్ (ఆ) మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ ఇస్మాయిల్ గారి ఆసుపత్రి వైద్య ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 60,000 రూపాయల చెక్కును. మండల పరిధిలోని జుక్కల్ గ్రామానికి చెందిన సంగయ్య గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 33,000 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసన సభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి గారు వారితోపాటు వారి కూతురు శ్రేయ రెడ్డి, మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మండల మాజీ రైతుబంధు సురేష్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ రమేష్, మాజీ ఎంపీటీసీ దత్తు, మాజీ కోఆప్షన్ యాదుల, మాజీ సర్పంచులు నర్సింలు సెట్, శంకర్ గౌడ్, విట్టల్ గౌడ్, కిషన్ పంతులు, నాయకులు వెంకటరెడ్డి, చాంద్ పాషా, నీలకంటి విట్టల్, భూమిరెడ్డి, లోక కిషన్, సంగ్రామ్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 28 న ఫార్మసిస్ట్ పోస్టులకు జాబ్-మేళా

- **100 ఫార్మసిస్ట్ పోస్టుల భర్తీ.**

హైదరాబాద్, మార్చి 25 : ఉస్మానియా యూనివర్సిటీ లోని ఎం ప్లాయిమెంట్ బ్యూరో ఆధ్వర్యంలో అపోలో ఫార్మసీ ఆధ్వర్యంలో ఈ నెల 28 న ఉదయం 11 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నది. ఉస్మానియా యూనివర్సిటీ, ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న ఎంప్లాయిమెంట్ బ్యూరో కార్యాల యంలో ఈ జాబ్ మేళా నిర్వహించను న్నారు. అపోలో ఫార్మసీ లోని ఫార్మాసిస్టు, అసిస్టెంట్ ఫార్మసిస్ట్ లకు చెందిన 100 పోస్టులను ఈ జాబ్ మేళా ద్వారా భర్తీ చేయనున్నారు. డీ ఫారసీ, బీ ఫార్మసీ, ఎం.ఫార్మసీ, డిగ్రీ చేసిన 18 నుండి 35 సంవత్సరాల వయసు వారికి మాత్రమే ఈ జాబ్ మేళాలో అవకాశం కల్పిస్తున్నట్లు యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (UEI &GB/MCC)ఒక ప్రకటనలో తెలియజేసింది. రూ.11,000 నుండి రూ.25,000 వేలవరకు వేతనం ఉండే ఈ ఫార్మసిస్ట్ ఉద్యోగాలకు మరిన్ని వివరాలకు టి. రఘుపతి, HR (Ph. No.82476 56356)ను సంప్రదించాలని ఆ ప్రకటనలో కోరారు. విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్ తో ఉస్మానియా యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ బ్యూరో,(UEI&GB / MCC )వద్ద నేరుగా మార్చ్ 28న హాజరు కావాలని ప్రకటనలో పేర్కొన్నారు





## శ్రీ సత్య సాయి డిగ్రీ కళాశాల ఆవరణలో జాబ్ మేళ

**పాలకొండ మండలం, సమయం న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో భాగంగా పాలకొండ నియోజకవర్గం సంబంధించి స్థానిక శ్రీ సత్య సాయి డిగ్రీ కళాశాల ఆవరణంలో జాబ్ మేళ నిర్వహించటం జరిగింది. ఈ జాబ్ మేళాకి 15 కంపెనీ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ జాబ్ మేళాలో సుమారు 245 మంది ఇంటర్వ్యూలకు హాజరుకాగా అందులో 83 మంది




వివిధ కంపనీలో ఎంపిక కావడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయక్రిష్ణ నిరుద్యోగ యువతీ యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ నియోజకవర్గం లో ఉద్యోగ మేళా నిర్వహించటం చాలా సంతోషకరంగా ఉందన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు అవకాశాలను అందిపుచ్చుకోవాలి అని అన్నారు. నిరుద్యోగ నిర్మూలనకు కట్టుబడి ఈ ప్రభుత్వం ఉంటుంది అని జయకృష్ణ తెలిపారు.



## డిప్యూటీ సిఎం ని సత్కరించి ధన్యవాదాలు తెలిపిన మంత్రి పొన్నం, కరీంనగర్ ఎమ్మెల్యేలు

**సమయం న్యూస్:** శాతవాహన యూనివర్సిటీకి హుస్నాబాద్ లో ఇంజనీరింగ్ కాలేజి, కరీంనగర్ లో లా కాలేజి మంజూరు చేస్తూ ఉత్తర్వులు రావడం పట్ల అసెంబ్లీ లో డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క గారిని కలిసి ధన్యవాదాలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, శాతవాహన యూని వర్సిటీ వీసీ ఉమేష్ కుమార్..

# వచ్చే వర్షాకాలానికి పటిష్టమైన కార్యాచరణ సిద్ధం చేయండి

* **కమిషనర్ ఇలంబర్తి**

హైదరాబాద్, మార్చి 25: రానున్న వర్షాకాలంలో నగరంలో ప్రజల కష్టాలను తొలగించే విధంగా మాన్సూన్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఫైర్ సేఫ్టీ, మాన్సూన్ యాక్షన్ ప్లాన్, నాలా పూడికతీత, నాలా భద్రతా చెరువుల పునరుద్ధరణ అంశాలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ తో కలిసి కమీషనర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షాకాలంలో నగరంలో ఎదురయ్యే పలు సమస్యలపై ఇరువురు చర్చించారు. నగరంలో ఇప్పటికే గుర్తించిన 141 నీటి నిల్వ ప్రాంతాల వద్ద ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. భవిష్యత్తులో నీటి నిల్వ ప్రాంతాలు లేకుండా శాశ్వత పరిష్కారం చేయాలన్నారు. నాలాల్లో పూడికతీత లోతట్టు ప్రాంతాల్లో సమస్యలకు ఆస్కారం లేకుండా పూడికతీత పనులు వర్షాకాలం లోపు పూర్తి చేయాలని తెలిపారు. అందుకు టెండర్ ప్రక్రియను పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీచేశారు నగర పౌరుల భద్రతకు, ట్రాఫిక్ అంతరాయం లేకుండా సంబంధిత విభాగాల అధికారులు సమన్వయంతో సమిష్టిగా పనిచేయాలని సూచించారు. నగరంలోని చెరువుల సంరక్షణ,, పునరుద్ధరణ పై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు అంతేకాకుండా వర్షాల సందర్భంగా చెరువుల ద్వారా ఓవర్ ఫ్లో కాకుండా ముందస్తు నీటి యాజమాన్య పద్ధతులు పాటించాలని లేక్స్ అధికారులను ఆదేశించారు. తద్వార లోతట్టు ప్రాంతాల్లో వరద ముంపు నివారణకు కృషి చేసినవారవుతారని అన్నారు. లోతట్టు ప్రాంత ప్రజలను వర్షాల నేపథ్యంలో ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని వర్షాకాలంలో నాలాలో ప్రమాదాలు సంభవించకుండా నాలా ఆడిట్ చర్యలు తీసుకోవాలని, అందుకోసం ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయుటకు సర్కిల్ కు ఒక ప్రత్యేక అధికారిని బాధ్యులను చేయాలని కమిషనర్ సూచించారు. భారీ వర్షాల సందర్భంగా వాతావరణ శాఖ సూచనలను వార్డు వారీగా తెలియజేస్తున్నా నేపథ్యంలో ప్రజలు బయటికి రాకుండా అప్రమత్తం చేయాలని, చిన్న పిల్లలు, వృద్ధులు రోడ్డు పై ప్రవహించే నీటి లో వెళ్ళకుండా చూడాలని, స్టార్మ్ వాటర్ , మ్యాన్ హోల్స్ తెరవకుండా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలన్నారు. పనులు జరిగినప్పుడు హెచ్చరిక బోర్డులు, విద్యుత్ దీపాలు పెట్టి ప్రమాదాల నివారణకు సమగ్ర చర్యలు తీసుకోవాలని సూచించారు. వేసవిలో అగ్ని ప్రమాదాలను నివారించడానికి చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. నగరంలో ఉన్న వాణిజ్య, నివాస భవనాల్లో అగ్ని ప్రమాదాల నివారణకు సంబంధించిన సురక్షిత ప్రమాణాలను కఠినంగా అమలు చేయాలన్నారు. అందులో భాగంగా భవన యజమానులు, నిర్వాహకులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎక్కువగా మంటలు వేగంగా వ్యాపించే వస్తువుల స్టోరేజ్ గోడౌన్ లలో, పురాతన భవనాలలో ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ఫైర్ సేఫ్టీ నిర్వహణ సజావుగా ఉండేలా, ప్రమాద నివారణ చర్యలు తీసుకునేలా సంబంధిత యజమానులకు ముందస్తుగా చైతన్య పరచాలన్నారు. జీహెచ్ఎంసీ అధికారులు, హైడ్రా అధికారులు, ఫైర్ సేఫ్టీ అధికారులు సంయుక్తంగా క్షేత్ర స్థాయిలో అవసరమైన నివారణా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో ప్రజలకు ప్రమాద నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా నివాసిత అపార్ట్ మెంట్ లు, వాణిజ్య భవనాలలో భవన లేఅవుట్ ప్లాన్, ఫైర్ సేఫ్టీ ప్లాన్, ఫైర్ ఎన్.ఓ.సి తదితర అంశాలను విస్తృత స్థాయిలో తనిఖీ చేసి ప్రమాదాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో గత రెండేళ్లలో ఏ ఏ ఏరియా లో ఎక్కువగా అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయన్న అంశాలను పరిశీలించి ఆయా ప్రాంతాల్లో తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ శివ కుమార్ నాయుడు, జోనల్ కమిషనర్లు అనురాగ్ జయంతి, అపూర్వ చౌహాన్, హేమంత్ కేశవ్ పాటిల్, వెంకన్న, రవికిరణ్, సి.ఈ లు భాస్కర్ రెడ్డి, రత్నాకర్, కోటేశ్వరరావు, , సిసిపి శ్రీనివాస్, విజిలెన్స్ అదనపు యస్ పి శ్రీనివాస్ హైడ్రా అధికారులు, ఫైర్ సేఫ్టీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## సబితా పాఠశాల సందర్శన

* **జిల్లా ప్రధాన న్యాయ మూర్తి శ్రీమతి జి భవానీ**

**సంగారెడ్డి మార్చి25 (సమయం న్యూస్) :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియూ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి శ్రీమతి జి.భవాని చంద్ర గారి అధేశాలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ.బి.రమేష్ గారు ఈరోజు సుప్రీం కోర్టు వారి ఉత్తర్యుల ప్రకారం మనో న్యాయ్ పథకం 2024 లో భాగంగా సంగా రెడ్డి పట్టణం నందు గల సబిత ప్రతిభ వంతుల స్కూల్ ని సందర్శన చేయటం జరిగినది.ఈ సందర్శన లో బాగంగా జడ్జి గారు పిల్లల చదువుల, ఆరోగ్య వివరాలు తెలుసుకొని వారికి కావాల్సిన న్యాయ సహాయం అందిస్తామని తేలిపారు.ఈ సందర్శన లో న్యాయ మూర్తి శ్రీ.బి.రమేష్ గారు, సబిత స్కూల్ ప్రిన్సిపాల్ ,విద్యార్థులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## చేనేత కళాకారుల నుండి దరఖాస్తులు ఆహ్వానం

- **ఏప్రిల్ 15లోగా దరఖాస్తు చేసుకోవాలి**
- **చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకులు :: వి. ఇందిర**

**హైదరాబాద్ మార్చి25, (సమయం న్యూస్):** చేనేత కళాకారుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకులు వి.ఇందిర ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాతీయ చేనేత దినోత్సవం ఆగస్టు 7,2025 సందర్భంగా శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర అవార్డులను ప్రధానం చేయుటకు గాను దిగువ అర్హతలు కలిగిన చేనేత కళాకారుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. కళాకారులు డిసెంబర్ 31, 2024 నాటికి 30 సంవత్సరాలు వయసు నుండి 10 సంవత్సరాల అనుభవం ఉండాలి, చేనేత డిజైనర్లు 25సంవత్సరాలు వయసు నుండి 5 సంవత్సరాల అనుభవం ఉండాలి. అవార్డు కోసం ఏప్రిల్ 15, 2025 లోగా సహాయ సంచాలకులు, చేనేత మరియు జౌళి శాఖ హైదరాబాద్ గారి కార్యాల యంలో దరఖాస్తులు సమర్పించాలని ఆమె తెలిపారు.

# స్ట్రీట్ లైటింగ్ మెరుగైనా నిర్వహణ యాప్ పై శిక్షణ కార్యక్రమం

**హైదరాబాద్, మార్చి 25, సమయం న్యూస్:** : నగరంలోని అన్ని స్ట్రీట్ లైట్ల నిర్వహణను సమర్థవంతంగా చేసేందుకు స్ట్రీట్ లైట్ నిర్వహణ యాప్ కీలకమైనదని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి అన్నారు. మంగళవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని డివిజన్ల విద్యుత్ ఇంజనీర్లు, డివిజన్ ఎలక్ట్రీషియన్లు, టి.జీ ఆన్ లైన్ ఏజెన్సీ ద్వారా స్ట్రీట్ లైటింగ్ నిర్వహణ వ్యవస్థ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ... స్ట్రీట్ లైట్ నిర్వహణ సిస్టమ్ యాప్ ద్వారా విద్యుత్ మీటర్లు, సెంట్రలైజ్డ్ కంట్రోల్ అండ్ మానిటరింగ్ సిస్టమ్ ప్యానల్స్, లైట్లు, పోల్స్ వంటి అన్ని ఆస్తుల వివరాలను నమోదు చేసి వాటి పనితీరును ట్రాక్



చేయడం జరుగుతుందన్నారు. ఎక్కడైనా వీధి దీపాలు పని చేయకపోతే అట్టి సమస్యను తక్షణమే గుర్తించి వెంటనే పరిష్కరించవచ్చని తెలిపారు. ప్రత్యేకించి లైట్ల మరమ్మతులను వేగంగా చేయడం ద్వారా నగర వాసులకు మెరుగైన సేవలు అందించవచ్చన్నారు. ఇంజనీర్లు, ఎలక్ట్రీషియన్లు ఈ యాప్ వినియోగం పై పూర్తి అవగాహన చేసుకొని నగరంలోని అన్ని ప్రాంతాల్లోని స్ట్రీట్ లైట్ల పరిస్థితిని సమీక్షిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. టి.జి ఆన్ లైన్ ఏజెన్సీ ప్రతినిధులు యాప్ వాడకం విధానాన్ని ప్రాక్టికల్ డెమో ద్వారా వివరించారు. స్ట్రీట్ లైట్ల ఆడిట్, డేటా ఎంట్రీ, మరమ్మతుల నిర్వహణ తదితర అంశాలపై విపులంగా శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ శివకుమార్ నాయుడు, జీహెచ్ఎంసీ విద్యుత్ విభాగానికి చెందిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు, డిప్యూటీ ఇంజనీర్ లు, అసిస్టెంట్ ఇంజనీర్ లు, డివిజన్ ఎలక్ట్రీషియన్లు తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# కానరాని ఆర్థిక పునరుత్తేజం !

ఆర్థిక పునరుత్తేజం కోసం భారత రిజర్వ్ బ్యాంక్ వేసుకున్న లెక్కలు తలకిందులు అయ్యాయి. క్షీణిస్తున్న రూపాయి విలువతో ఈ ఏడాది ఆసియాలోకెల్లా బాగా దెబ్బతిన్న కరెన్సీ ఇప్పుడు మనదేననడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక, స్టాక్‌మార్కెట్ కష్టాలు సరేసరి. ఈ మధ్య అవి కూడా తలకిందులు అవుతున్నాయి. భారత్ ఇప్పుడు ఆర్థిక, వాణిజ్య లోటులు రెంటినీ ఎదుర్కొంటోంది. జాతీయ, అంతర్జాతీయ ధరలు పెరుగుతుండడంతో దేశంలో ద్రవ్యోల్బణంపై తన వైఖరిని భారత రిజర్వ్ బ్యాంక్ పునఃసమీక్షించుకోవాల్సిన అవసరం ఏర్పడిరది. ధరలు ఇలానే పెరుగుతూ పోతే, వృద్ధిపై గట్టి దెబ్బ పడుతుంది. ఆర్బీఐ తక్షణ దిద్దుబాటు చర్యలు చేపట్టడం ద్వారా రూపాయి విలువ మరింత పడిపోకుండా చూడాలి. ప్రజల్లో ఆర్థిక లావాదేవీలు పెరగాలి. సత్వర కార్యాచరణ చేపట్టడం ద్వారా ప్రజలకు పనులు కల్పించే పనులు చేయాలి.ప్రజల్లో రూపాయి చలామణి అయ్యేలా చేయాలి. ఉత్పత్తి రంగాలకు ప్రోత్సాహం ఇవ్వాలి. ధాన్యం నిల్వలు ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలి. ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగేలా చేస్తే తప్ప ఆర్థిక రంగం బలపడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే దేశంలో ఆర్థిక విధానాలు నానాటికి దిగజారుతున్నాయి. కేవలం పన్నులు మీద ఉన్న శ్రద్ధ మరోదానిపై కనిపించడం లేదు. ప్రతిదీ పన్నుల కింద జమకట్టం, బ్యాంకుల వడ్డింపులు, వడ్డీల తీరు కారణంగా సామాన్యులకు జీవించడం కష్టంగా మారుతోంది. ప్రభుత్వం ఉన్నది పన్నులు వసూలు చేయడానికి తప్ప ప్రజల కోసం కాదని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రుజువు చేసుకున్నాయి. డిల్లీలో కూర్చుని లెక్కలు వేయకుండా ప్రజల ఆర్థిక స్థితిగతులను లెక్కలు వేస్తే ఆర్థిక పరిస్థితి ఏంటన్నది చూడాలి. బంగారం కొనడానికి లేదు. పుస్తెలు చేయించాలంటేనే భయపడే రోజులు దాపురించాయి. అదేపనిగా బంగారం,వెండిధరలు పెరిగి పోతున్నాయి. భూములు అందుబాటులో లేవు. అలాగే ఇళ్లు కట్టుకునే వీలు లేదు. ఆహార ధాన్యాలు కొనే ధైర్యం లేదు. తిండి తినడం కూడా భయంగా మారింది. బ్యాంకులు ఎగవేతదారులను వదిలి సామాన్యుల వెంట పడుతున్నాయి. ఇలా అన్ని విధాలా ధరలు పెరిగిపోతున్నా.. పాలకులు పట్టించు కోవడం లేదు. సరికదా అభివృద్ధికి ఇదే సూచిక అని చంకలు గుద్దుకుంటున్నారు పెట్రోల్, డీజిల్,గ్యాస్ ధరలు కూడా ప్రజల జీవనంపై తీవ్రప్రభావం చూపుతోంది. ఉక్రెయిన్ యుద్ధ ప్రకంపనలు ప్రపంచమంతటినీ తాకుతున్నాయి. తాజాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు కూడా మనపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. అక్కడి సెగ ఇక్కడి మన స్టాక్ మార్కెట్లు, మదుపరులు, ఆర్థిక విధాన నిర్ణేతలు ఇలా ప్రతి ఒక్కరికీ తగులుతోంది. భారత ఆర్థిక వ్యవస్థపై భారం పడనుంది. ఇప్పటికే స్టాక్ మార్కెట్ల పతనం, ఎన్నడూ లేనట్టు డాలర్‌కు 85 రూపాయల స్థాయికి కరెన్సీ విలువ క్షీణించడం, పెరగనున్న చమురు ధరలు వెక్కిరిస్తున్నాయి. అనేక అవాంతరాల మధ్య క్రమంగా కోలుకుంటోందని భావిస్తున్న దేశ ఆర్థికరంగం రానున్న రోజుల్లో ఇంకెంత ఒత్తిడికి గురవుతుందోనని ఆందోళన కలుగుతోంది. ద్రవ్యోల్బణం పెరుగుతుండడం మన ఆర్థిక విధాన నిర్ణేతలకు సవాలు కానుంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ కూడా పడిపోతోంది. చమురుకు తోడు వంటనూనెలు ఉన్నాయి. ప్రపంచం లోసన్‌ఫ్లవర్ నూనెలో అయిదింట నాలుగొంతులు రష్యా, ఉక్రెయిన్‌ల ఉత్పత్తి కావడం గమనించాలి. మన సన్‌ఫ్లవర్ ఆయిల్ దిగుమతుల్లో 90 శాతం ఆ రెండు దేశాల నుంచే వస్తాయి. పామాయిల్, ఆవనూనెల ధరలు ఇప్పటికే పైకి చూస్తున్నాయి. మన దగ్గర ఆహారధాన్యాల ఉత్పత్తి పెరుగుతున్నా వాణిజ్య పరంగా వాటిని ఎగమతులు చేసుకునే వ్యూహాలు కానరావడం లేదు. పసుపు, మిర్చి,అల్లం, వెల్లుల్లి, బియ్యం, పత్తి వంటి వాణిజ్య పంటలను అత్యధికంగగా ఎగుమతి చేసుకునే విధానాలు రూపొందాలి. మన ఎగుమతులను సమీక్షించకుండా అదే పనిగా దిగుమతులు పెరిగితే ద్రవ్యోల్బణం పెరగడమే గాకుండా రూపాయి మారకవిలువ కూడా పెరగడం ఖాయం. వంటనూనెలు మరింత ప్రియం కానున్నాయి. కీలకమైన ఈ ఇంధనాల ధరలు ఇలా పెరిగిపోతుండడం వల్ల అభివృద్ధి కుంటుపడుతుంది. ధరలు ప్రజల శక్తికి మించి పెరుగుతున్న చోట సామాజిక సంక్షోభం తలెత్తనుంది. నిత్యావసర సరకులు కొనుక్కోలేని అశక్తత ఏర్పడి అది అశాంతిని సృష్టించి వీధుల్లో అలజడికి కారణం అవుతుంది. ఈ కారణంగగా మన దేశీయ ఉత్పత్తులను ప్రజలకు అందుబాటులో ఉండేలా చేయడం తప్పనిసరి. అలాగే ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగేలా ఆర్థిక కార్యకలాపాలు సాగాలి. ఎగుమతులను పెంచాలి. ప్రభుత్వరంగ సంస్థలను బలోపేతం చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెంచాలి. అమ్మకాలతో లాభం లేదని గుర్తించాలి. ఇవేవీ చేయ కుండా ఎన్ని కసరత్తులు చేసినా లాభం లేదని గమనించాలి. ఆర్తిక వ్యవస్థ చిన్నాభిన్నం కాకముందే పాలకులు మేల్కోవాలి. లేకుంటే పరిస్థితి సామాజిక సంక్షోభానికి దారితీయగలదని గుర్తించాలి. మనం పండిస్తున్న మిర్చి, పసుపు, పత్తి లాంటి పంటలకు అంతర్జాతీయ మార్కెట్ కల్పించాలి. ఇక్కడి ఉత్పత్తులు ప్రజలకు చేరాలి. ప్రభుత్వం సరైన మార్కెంటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. బ్యాంకుల వడ్డీ రేట్లు తగ్గితే తప్ప రియల్ రంగం పుంజుకోదు. ఇవన్నీ ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటే తప్ప ఆర్థికరరరంగం గాడిన పడదు.

# వైద్యుల విధులకు గైర్హాజరు షోకాజ్ నోటీస్ లు జారీ

* జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి
* సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ వల్లూరు క్రాంతి
* పదిమంది వైద్యులకు షోకాజ్ నోటీసులు.
* విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు.
* సిబ్బంది, వైద్యులు సమయపాలన పాటించాలి.
* అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు అవుతున్న సిబ్బంది ని కమిషనర్ కార్యాలయానికి సరెండర్





**సంగారెడ్డి మార్చి25 (సమయం న్యూస్) :** సంగారెడ్డి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని బయోమెట్రిక్ హాజరును పరిశీలించారు. ఈ సందర్భంగా సుమారు పదిమంది వైద్యులు క్యాజువల్ లీవులు ఎక్కువగా తీసుకున్నట్లు , రోజువారీ విధులకు గైర్హాజరయినట్లు కలెక్టర్ గుర్తించారు. వారికి షోకాజ్ నోటీసులు జరీ చేయాలనీ, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ అనుమతి లేకుండా ఎక్కువ రోజులుగా విధులకు హాజరు గాని వైద్యాధికారులను డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ శాఖ కార్యాలయానికి సరెండర్ చేయాలని సూపరిండెంట్ను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రి లోని అన్ని వార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలో సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. సిబ్బంది ఉదయం 9:15 వరకు విధులకు హాజరుకావాలని, ప్రతి రోజు సిబ్బంది వైద్యుల హాజరును పరిశీలించాలని ఆసుపత్రి సూపరిండెంట్ ను ఆదేశించారు.వైద్యులు, సిబ్బంది తమ విధులు, బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించాలన్నారు. ఆస్పత్రి కి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఆస్పత్రిలో రోగులకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించాలని సూచించారు. సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి లో రోగుల సహాయయకులకు కార్పొరేట్ సామాజిక బాధ్యత (CSR) నిధులు ఉపయోగించి నిర్మించే ప్రత్యేక వసతి భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశించారు . ఆసుపత్రికి వచ్చే రోగులకు తాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అం దించడానికి చేపట్టాల్సిన మార్పుల పై కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రోగులతో మాట్లాడారు. రోగులకు ఆసుపత్రిలో అం దుతున్న వైద్య సేవలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇన్ పేషెంట్ గా చేరిన వారికి అందిస్తున్న భోజనం, పాలు, బ్రెడ్ ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. రోగులకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలని సిబ్బందికి ఆదేశించారు . అనంతరం ఆసుపత్రిలోని ఫిజియోథెరపీ కేంద్రాన్ని,దంతవైద్య విభగాన్ని కలె క్టర్ పరిశీలించారు. ఫిజియోథెరపీ కేంద్రంలో అవసరమైన పరికరాలను ఏర్పాటు కు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అం దించాలన్న ఉద్దేశంతో ప్రతి ఉద్యోగి తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరిం డెంట్ అనిల్ కుమార్ , వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మహిళా సంఘాలకు

# ధాన్యం కొనుగోలు కేంద్రాల కేటాయింపు

* సమర్థవంతంగా నిర్వహిస్తూ ఆర్థిక పరిపుష్టి సాధించాలి
* ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి హితవు
* అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తాం : కలెక్టర్




నిజామాబాద్, మార్చి 25 (సమయం న్యూస్) : యాసంగి సీజన్ ధాన్యం సేకరణ ప్రక్రియలో భాగంగా మహిళా స్వయం సహాయక సంఘాలకు విరివిగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేటాయించాలని నిర్ణయించామని మాజీ మంత్రి, సీనియర్ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. జిల్లాలో 670 కొనుగోలు కేంద్రాలకు గాను, వాటిలో మహిళా సంఘాలకు కనీసం 200 పైచిలుకు కేంద్రాలను కేటాయించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం మహిళా సంఘాల ప్రతినిధులకు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పాల్గొని ధాన్యం సేకరణ, కొనుగోలు కేంద్రాల నిర్వహణపై మహిళా సంఘాలకు కీలక సూచనలు చేశారు. మహిళా సాధికారతకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల విద్యార్థిని, విద్యార్థులు యూనిఫామ్లు కుట్టే బాధ్యతలను, ఇందిరమ్మ మహిళా శక్తి క్యాంటీన్లు, ఆర్టీసీ అద్దె బస్సులు, పెట్రోల్ బ్యాంకులు, సోలార్ విద్యుత్ ఉత్పత్తి యూనిట్లు వంటి సుమారు 14 రకాల పనులను ప్రభుత్వం మహిళలకు కేటాయిస్తూ, వారి అభ్యున్నతికి ఇతోధికంగా కృషి చేస్తోందని అన్నారు. ప్రభుత్వ అభిమతానికి అనుగుణంగానే ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ ద్వారా జిల్లాలోని మహిళా సంఘాలు మరింత ఆర్థిక ప్రగతిని సాధించాలనే ఆకాంక్షతో సాధ్యమైనంత మేరకు ఎక్కువ సంఖ్యలో కేంద్రాలను కేటాయించాలని నిర్ణయించామని తెలిపారు. గత సీజన్ లో ఐకెపి మహిళా సంఘాల ద్వారా జిల్లాలో కేవలం 50 కేంద్రాలు మాత్రమే నిర్వహించబడ్డాయని, ప్రస్తుత సీజన్ లో ఇప్పటికే 110 కేంద్రాల నిర్వహణ కోసం ఎస్.హెచ్.జి గ్రూపులను గుర్తించడం జరిగిందని వివరించారు. వీటి సంఖ్యను కనీసం 200 పైబడి పెంచాలని, తద్వారా మహిళా సంఘాలు కొనుగోలు కేంద్రాల నిర్వహణ ద్వారా కమీషన్ రూపేణా సుమారు 5 కోట్ల రూపాయల వరకు లాభాలు ఆర్జించగలుగుతారని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆశాభావం వెలిబుచ్చారు. కొత్తగా కొనుగోలు కేంద్రాలు కేటాయించబడిన మహిళా సంఘాల ప్రతినిధులకు ధాన్యం సేకరణ, కేంద్రాల నిర్వహణపై సహకార సంఘాల బాధ్యులు, సంబంధిత అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. ధాన్యం సేకరణ ప్రక్రియ సాఫీగా కొనసాగేలా చూడాలని, ఎవరైనా లేనిపోని ఇబ్బందులు కల్పించేందుకు ప్రయత్నిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా మహిళా స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం పెద్ద మొత్తంలో అందిస్తున్న వడ్డీ లేని రుణాలను ఇతర సాధారణ అవసరాలకు బదలాయించకుండా వ్యాపార లావాదేవీలు నిర్వహించి ఆర్థిక సాధికారత దిశగా ముందుకెళ్లాలని ఉద్బోధించారు. పిల్లలకు విద్య కోసం ప్రైవేట్ పాఠశాలల్లో వేలాది రూపాయల ఫీజులు చెల్లిస్తూ అనేక మంది ఆర్థిక పరమైన ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను పెంపొందిస్తూ, నాణ్యమైన విద్యను అందిస్తున్నందున మహిళలు తమ పిల్లలను ప్రభుత్వ బడులలో చదివించాలని, తద్వారా ఫీజుల పేరిట ఆర్థికపరమైన భారం నుండి ఉపశమనం పొందవచ్చని సూచించారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించే మహిళా సంఘాలకు ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా మద్దతు అందిస్తామని భరోసా కల్పించారు. ముఖ్యంగా ధాన్యం రవాణాకు సంబంధించిన లారీల విషయంలో, అలాగే హమాలీల కొరత తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాలో మహిళా సంఘాల ద్వారా 110 ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఇంకనూ జిల్లాలో ఆసక్తి కలిగిన మహిళా సంఘాలు కేంద్రాల నిర్వహణకు ముందుకు వస్తే, వారి అర్హతను పరిశీలించి నిర్వహణ బాధ్యతలు కేటాయిస్తామని కలెక్టర్ సూచించారు. కేంద్రాల నిర్వహణ తీరు గురించి స్పష్టమైన అవగాహనను ఏర్పర్చుకోవాలని, లావాదేవీల నిర్వహణను సక్రమంగా నిర్వర్తించాలని హితవు పలికారు. ధాన్యం సాధారణ రకానికి క్వింటాలుకు రూ. 2300, ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2320 రూపాయలను ప్రభుత్వం అందజేస్తుందని, దీనితో పాటు సన్న ధాన్యానికి బోనస్ రూపంలో అదనంగా క్వింటాలుకు 500 రూపాయల చొప్పున ప్రభుత్వం రైతులకు వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తుందని అన్నారు. ఇలా పెద్ద మొత్తంలో ఆర్థిక పరమైన లావాదేవీలతో ధాన్యం సేకరణ ప్రక్రియ ముడిపడి ఉన్నందున ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా రికార్డుల నిర్వహణను సక్రమంగా నిర్వహించేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం సేకరణ ప్రక్రియ ముగిసిన మీదట తూకం యంత్రాలను సంబంధిత మార్కెట్ కమిటీలకు తిరిగి జాగ్రత్తగా అప్పగించాలని, గన్నీ బ్యాగులను సక్రమంగా లెక్కిస్తూ అధికారులకు అందజేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, షామియానాలు, కుర్చీలు వంటి అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఏ దశలోనూ రైతులు ఇబ్బందులకు గురి కాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. రైతులకు ధాన్యం బిల్లులతో పాటు, కేంద్రాల నిర్వాహకులకు కమిషన్ డబ్బులను సకాలంలో చెల్లించేలా చొరవ చూపుతామన్నారు. ఈ సమావేశంలో డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, సివిల్ సప్లయిస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్, మెప్మా పీ.డీ రాజేందర్, డీసీఓ శ్రీనివాస్, మార్కెటింగ్ ఏ.డీ గంగవ్వ, స్వయం సహాయక మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నిధి రుణ బకాయి వాసులను పూర్తిచేయండి

* అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.

**నిర్మల్ మార్చి25, ( సమయం న్యూస్):** శ్రీనిధి రుణ బకాయిల వసూలును త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో శ్రీనిధి రుణాలపై ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నిర్ణిత గడువు లోగా శ్రీనిధి రుణాల వసూలు ప్రక్రియ పూర్తిచేయాలని ఆదేశించారు. మండలాల వారిగా మహిళా సంఘాల సంఖ్య, మంజూరు చేసిన రుణాలు,



ఇప్పటివరకు సంఘాలు చెల్లించిన బకాయిలకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్ చార్జి డిఆర్డీఓ శ్రీనివాస్, మెప్మా పిడి సుభాష్, శ్రీనిధి ప్రాంతీయ సమన్వయకర్త సరిత, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





కేంద్ర బృందం నార్నూర్ పర్యటన లో భాగంగా మంగళవారం డైరెక్టర్ మృత్యుంజయ ఝా , శుభోద్ కుమార్ డిప్యూటి సెక్రటరీ లను స్థానిక పేన్ గంగా గెస్ట్ హౌస్ లో మర్యాద పూర్వకంగా కలసి పూలమొక్కను, జ్ఞాపికను అందజేసిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా.

# ప్రభుత్వ దవాఖానాల్లో ప్రసవాలు పెంచేందుకు కృషి చేయాలి

* **రోజూ వారి మెనూని పక్కాగా అమలు చేయాలి**
* **జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**
* **శివంపేట్ మండల కేంద్రంలో పీహెచ్. సీ , కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని కలెక్టర్ పరిశీలన**





**మెదక్ మార్చి 25 (సమయం న్యూస్)** : ప్రభుత్వ దవాఖానాల్లో ప్రసవాలు పెంచేందుకు వైద్యులు, వైద్య సిబ్బంది కృషి చేయాలని, రోజువారి మెనూను పక్కాగా అమలు చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. మెదక్ జిల్లా శివంపేట మండలం లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని మంగళవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా శివంపేట మండలంలో దవాఖానలోని ఓపీ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. ప్రతి నెలా ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్ లలో అవుతున్న ప్రసవాల పై వివరాలు. కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు గర్భిణులు ప్రభుత్వ దవాఖానలకు వచ్చేలా అవగాహన కల్పించాలని వివరించారు. ఆసుపత్రిని ఎల్లవేళల పరిశుభ్రంగా ఉంచాలని, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ అందుబాటులో ఉండాలన్నారు., పురుషుల వార్డ్ లను కలెక్టర్ సందర్శించి రోగులను పలకరించారు. ఎలా ఉన్నారు, ఎక్కడినుండి వచ్చారు, వైద్యం అందుతున్నదా, డాక్టర్ లు వస్తున్నారా, రోజులో ఎన్ని సార్లు వస్తున్నారు,. ఆసుపత్రిని ఎల్లవేళల పరిశుభ్రంగా ఉంచాలని, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ అందుబాటులో ఉండాలన్నారు., అనంతరం మండలంలోకస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు ముందుగా విద్యార్థులకు అందుతున్న మెనూ పరిశీలించి స్టోర్ రూమ్ లో పప్పు దినుసులు, కూరగాయలు నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేయాలని, నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా అనుసరించాలని, సమయానుగుణంగా రుచికరమైన పోషకాహారాన్ని విద్యార్థినిలకు ఇవ్వాలని, ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ లను తనిఖీ చేసి, సమయపాలన ఖచ్చితంగా పాటించాలని సూచించారు, అనంతరం తరగతి గదులలో విద్యార్థినిల విద్య సామర్థ్యాలను ప్రశ్నలతో జవాబులతో పరీక్షించారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, విద్యకు ప్రాధాన్యత ఇవ్వడంతో సమాజం బాగుపడుతుందని తెలిపారు. ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు గుణాత్మక విద్యతోపాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. కస్తూరిబా గాంధీ విద్యాలయం పరిశుభ్రతకు, విద్యార్థుల భద్రతకు అధిక ప్రాధాన్యత పై దృష్టిసారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు, కస్తూరిబా గాంధీ విద్యాలయం మున్సిపల్ సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## సబ్ కి యోజన సబ్ కి వికాస్ పై సమగ్ర ప్రణాళిక రూపొందించండి

: **జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాల్ పల్లి మార్చి25 (సమయం న్యూస్) :** జిల్లాలో సమగ్ర ప్రణాళికా అమలుకు సంబంధించి “సబ్ కి యోజన సబ్ కి వికాస్” కింద జిల్లా, మండల ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో సబ్ కి యోజన సబ్ కి వికాస్” కింద జిల్లా, మండల ప్రణాళికలు రూపకల్పనపై జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు ప్రణా ళికలు రూపకల్పనపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా మరియు మండల స్థాయిలో ప్రణాళికా రూపకల్పన ఎంతో కీలకమైనదని, ఇందులో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమర్థవంతమైన అభివృద్ధి చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామ, మండల స్థాయిలో ప్రజా భాగస్వామ్యాన్ని పెంచి ప్రణాళికలను రూపొందించాల్సిన అవసరాన్ని ఆయన పేర్కొన్నారు. అంతేకాక, అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో ఆయా ప్రణాళికలు సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా ఉంచుకుని రూపొందించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రతి మండలానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి, స్థానిక వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకోవడం ద్వారా అభివృద్ధిని వేగవంతం చేయడానికి అవకాశం కలుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి , సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిపిఓ నారాయణరావు, డిఆర్డీఓ నరేష్, ఇతర శాఖల జిల్లా అధికారులు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఆదాయం పెంచుకొని పట్టణాభివృద్ధికి కృషి చేయాలి

: **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
* **100% పన్నుల వసూలుకు ప్రత్యేక కార్యాచరణ**
* ***వాస్తవిక బడ్జెట్ లను రూపొందించి వాటి అమలుకు కృషి చేయాలి**
* **ఆదాయం పెంచుకునేలా పట్టణాలలో పన్నుల రీ-అసిస్మెంట్ చేయాలి**
* **3 మున్సిపాలిటీలు, రామగుండం కార్పొరేషన్ బడ్జెట్ తయారీపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, మార్చి25 ( సమయం న్యూస్) :** అనవసర ఖర్చులు తగ్గించి, మున్సిపల్ ఆదాయాన్ని పెంచుకొని పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత కలెక్టరేట్ లో 3 మున్సిపాలిటీలు, రామగుండం కార్పొరేషన్ బడ్జెట్ తయారీపై అదనపు కలెక్టర్ అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మున్సిపల్ ఆదాయ వనరుల పై కౌన్సిల్ సమావేశంలో చర్చ నిర్వహించి ఆదాయాన్ని పెంచుకునేందుకు తీసుకోవలసిన చర్యల పై దృష్టి సారించాలని అన్నారు. మన మున్సిపల్ పరిధిలో ఆదాయాన్ని పెంచుకున్నప్పుడే మన వార్డులు డివిజన్లలో మరింత అభివృద్ధికి అవకాశం ఉన్నదని తెలిపారు. మున్సిపల్ ఆదాయం పెంచుకున్న సందర్భంలో మనకు కావాల్సిన అభివృద్ధి సౌకర్యాలను ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి వార్డులో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ 100% పన్ను వసూలకు ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ అన్నారు. ప్రస్తుతం పట్టణాలను సుందరంగా,




ప్రజల సౌకర్యార్థం అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందనీ, ఇంకను ఆదాయ మార్గాలు పెంచుకున్నప్పుడు పలు రకాల, మరింతగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవచ్చని తెలిపారు. పట్టణాలలో ఆదాయం మార్గాలు పెంచుకునేందుకు పన్నుల అవసరమైన చోట రీ అసెస్మెంట్ చేయాలని కలెక్టర్ సూచించారు. వ్యయాలు తగ్గించుకుంటూ, ఆదాయాన్ని జాగ్రత్తగా వాడు కుంటూ అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు సమృద్ధిగా అందుబాటులో ఉండే విధంగా కృషి చేయాలనీ తెలిపారు. పట్టణాలలో ప్రాధాన్యత ప్రకారం పనులు చేపట్టాలని , ప్రజల మౌలిక వసతుల కల్పన పనులకు ముందుగా బడ్జెట్ కేటాయింపులు ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేటు బస్సు ఢీకొని మహిళా మృతి

**వెల్దుర్తి మార్చ్ 25, సమయం న్యూస్ :** మాసాయిపేట్ (మం) స్టేషన్ మాసాయిపేట్ గ్రామ సమీపంలో 44వ జాతీయ రహదారి పై ఆరెంజ్ ట్రావెల్ బస్సు ఢీకొని ఓ మహిళ మృతి, మృతురాలు కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం కొట్టాల గ్రామానికి చెందిన సాయవ్వ(45) గా గుర్తింపు . రైలు దిగి 44వ జాతీయ రహదారిపై ఉదయం ఏడు గంటలకు నడుచుకుంటూ వెళ్తున్నతుండగా కామారెడ్డి నుండి హైదరాబాద్ కు వెళ్తున్న ఆరెంజ్ ప్రైవేట్ ట్రావెల్ బస్సు మహిళను ఢీకొట్టడంతో మహిళ అక్కడికక్కడే మృతి చెందారు, విషయం తెలుసుకున్న రామయంపేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్ రాజా గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, ప్రైవేట్ ట్రావెల్ బస్సు ను తూప్రాన్ పోలీస్ తరితలించారు, చేగుంట పోలీస్ లు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు,

## జిల్లా లో వేసవిలో త్రాగు , సాగు నీటి

# సమస్యలు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టండి

* **జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

జయశంకర్ భూపాల్ పల్లి, మార్చి25,(సమయం న్యూస్) : వేసవిలో త్రాగు, సాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను అదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో త్రాగునీరు,సాగు నీరు, ఉపాది హామీ పథకం అమలు,ఎల్ ఆర్ ఎస్,ఇంటి పన్నులు వసూలు ,ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డుల మంజూరు తదితర అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎం.పీ.డి.ఓ లు, ఎంపీఓ లు, ఏ పీఓ లు,మిషన్ భగీరథ ఏ.ఈ లు,డి.ఈ లతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామాల లో అధికారులు క్షేత్ర స్థాయిలో పంచాయితీ సెక్రటరీల ద్వారా పరిశీలించి నివేదికలు తయారు చేసి అందించాలి, మండల స్థాయిలో అధికారులు అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి త్రాగు నీటి సమస్య లాపి నివేదికలు అందించాలని తెలిపారు. గ్రామాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరాను అందించాలని ఎక్కడైనా త్రాగు నీటి సమస్య తలెత్తితే అధికారులు ముందుగానే ప్రజలకు తెలియజేయాలి అని గ్రామాలలో బోర్లు,చేతి పంపులు పని తీరును పరిశీలించాలని సమస్యలు ఉన్న చోట మరమ్మత్తులు చెయ్యినచాలను పేర్కొన్నారు. సాగు నీరు సమస్య తలెత్తకుండా చూడాలని క్షేత్ర స్థాయిలో పరిశీలించి కలువలు ,చెరువులు నుండి సాగవుతున్న పంటలకు నీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని ఎలాంటి సమస్య ఉన్నాపై అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు సరైన పనిదినాలు కల్పించాలని కూలీలకు 5రోజులలో డబ్బు చెల్లించాలని




ఉదయం సాయంత్రం పని దినాలు కల్పించాలని నిర్దేశిత టార్గెట్ ను సాధించాలని తెలిపారు. 31 మార్చి కల్ల అన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. కూలీలకు అవగాహన కల్పించి ఎక్కువ మందికి పని కల్పించాలని తెలిపారు. ఎంపీడీవో లు పంచాయితీ సెక్రటరీ ల తో సమన్వయ పరుచుకుంటూ టార్గెట్ పూర్తి చేయాలని ఆదేశించారు. సగ్రిగేశన్ షెడ్ లను ఉపయోగంలోకి తీసుకురావాలని సూచించారు. ఎల్.ఆర్.ఎస్ గురించి ప్రభుత్వం కొత్త జి ఓ ఇవ్వడం జరిగింది మార్చి 31 వరకు ఎల్.ఆర్.ఎస్ డబ్బు చెల్లించిన వారికి 25 శాతం మాఫీ ఉంటుందని ఎల్.ఆర్.ఎస్ చెల్లించిన వెంటనే అధికారులు వెరిఫికేషన్ కు వెళ్లాలని తెలిపారు. కాటారం మండలంలో అత్యధిక దరఖాస్తులు ఉన్నాయని వెంటనే వాటిని పరిశీలించాలని తెలిపారు. గ్రామ స్థాయిలో ఇంటి పన్నులు వసూలు హేపట్టలని ఇప్పటి వరకు జిల్లాలో 91 శాతం ఇంటిపనులు వసూలు చేశారని మిగిలిన అన్ని ఈనెల 31 వటేది వరకు పూర్తి చేయాలనీ తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం ను త్వరిత గతిన చేపట్టాలని మంజూరైన ఇల్ల నిర్మాణం పనులు మొదలు పెట్టాలని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకున్న గ్రామాలలో లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని మంజూరైన ప్రతి ఇంటికి మార్కింగ్ చేయించాలని ఇంటి నిర్మాణం చేపట్టి



పునాది నిర్మించగానే లక్ష రూపాయలు అకౌంట్ లో పడతాయని తర్వాత మిగిలిన పనులు చేపట్టాలని తెలిపారు. మిగిలిన దరఖాస్తులను వెరిఫికేషన్ చేయాలని సాంకేతిక సమస్యలు పరిష్కలరినాచాల్ని ఆదేశించారు. ఏప్రిల్ 1వ తేది నుండి ప్రభుత్వం సన్న బియ్యం అందించబోతుందని నూతన రేషన్ కార్డుల కోసం చేసుకున్న దరఖాస్తులును క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేసి క్షేత్ర స్థాయిలో పర్యటించి వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. పంచాయితీ కార్యదర్శులకు రేషన్ కార్డుల వెరిఫికేషన్ కోసం తయారు చేసిన ప్రత్యేక మొబైల్ యాప్ గురించి శిక్షణా ఇచ్చి యాప్ ద్వారా చేయాలని తెలుసుకున్నారు. గ్రామ సభ ప్రజా పాలన సభలలో వచ్చిన దరఖాస్తులను వెరిఫికేషన్ చేయాలని అర్హులైన ప్రతి కుటుంబానికి నూతన రేషన్ కార్డు అందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిపిఓ నారాయణ రావు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ నిర్మల, మిషన్ భగీరథ ఈ ఈ మణిక్యాల రావు, డిఆర్డిఓ నరేష్, ఇరిగేషన్ ఈఈలు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ను దేశంలోనే ఆదర్శవంతమైన నగరంగా తీర్చిదిద్దాలి

* ప్రభుత్వ పథకాలు దివ్యాంగులకు అందేలా నిరంతర పర్యవేక్షణ చేయాలి
* దివ్యాంగులు, మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా పయనించేలా చూడాలి
* జాతీయ మానవ హక్కుల కమిషన్ స్పెషల్ మానిటర్ డాక్టర్ యోగేష్ దూబే



**హైదరాబాద్ మార్చి25, (సమయం న్యూస్):** కేంద్ర, రాష్ట్ర సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందించి హైదరాబాద్ ను దేశంలోనే ఆదర్శవంతమైన నగరంగా తీర్చిదిద్దాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ స్పెషల్ మాని టర్ డాక్టర్ యోగేష్ దూబే అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ, దివ్యాంగుల సంక్షేమ శాఖ, ఉపాధి కల్పన, లీడ్ బ్యాంక్, ఎస్సి, ఎస్,టి బిసి అధికారులతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరుపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జావిద్ ఆక్తార్ లతో కలిసి ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, దివ్యాంగులు అర్హులైన ప్రతి ఒక్కరికి ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. హైదరాబాద్ జిల్లా సంక్షేమ పథకాల అమలులో ముందంజలో ఉందని జిల్లా యంత్రాంగాన్ని అభినందిస్తూ సంతోషం వ్యక్తం చేస్తూ హైదరాబాద్ ను దేశం లోనే ఆదర్శవంతమైన నగరంగా తీర్చిదిద్దాలని అన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించుటలో ఉపాధి కల్పన శాఖ ముఖ్య భూమిక పోషించాలని, ముఖ్యంగా యువతకు శిక్షణ కల్పించాలని అలాగే ప్రభుత్వ మార్గదర్శకాల ద్వారా జాబ్ మేళాలు నిర్వహించి ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. అదేవిధంగా బ్యాంక్ లు ముద్ర, పిఎం ఈజిపి, స్టాండప్ ఇండియా పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి రుణాలు అందించి ఆర్థిక చేయూత కల్పించాలని అన్నారు. జిల్లాలో స్వయం సహాయక సంఘాల ప్రతిభను అభినందిస్తు మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. కార్మిక శాఖ ద్వారా ప్రతి ఒక్కరికి జాబ్ కార్డులు సౌకర్యం కల్పించి లబ్ది చేకూరే విధంగా ప్రత్యేక కృషి చేయాలని పేర్కొన్నారు. వలస కూలీలకు ఉపాధి కల్పించాలని అన్నారు. సంరక్షణ దిశగా భరోసా, సఖి కేంద్రాల ద్వారా వారి యొక్క సమస్యలకు సంబందించిన కేసులను ప్రత్యేక దృష్టి సారించి అనుబంధ శాఖల అధికారులు పరిష్కరించాలని అన్నారు. మహిళలు, వృద్ధులు అలాగే దివ్యాంగులకు అవగాహన కల్పిస్తూ వారి సమస్యలకు ప్రభుత్వ మార్గదర్శకాలకు లోబడి పరిష్కారాలు చూపాలని అదే విదంగా అర్హులైన వృద్ధులకు వృద్ధాప్య కార్డులు జారీ చేయాలని వారికి సంబంధించిన కేసులను సత్వరమే పరిష్కరించాలని పేర్కొన్నారు. చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్లలో సూచనల బాక్స్ పెట్టాలని సూచించారు. సఖి కేంద్రాలను సందర్శించాలని తెలిపారు. వివిధ శాఖల ద్వారా మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పనపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో డిడబ్ల్యుఓ అక్కేశ్వరరావు, ఎల్డిఎం సుబ్రహ్మణ్యం, జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఆశన్న, డిటిడబ్ల్యూ ఓ కోటాజి, డిసిపి లావణ్య నాయక్, వయోవృద్ధుల శాఖ ఏడి రాజేందర్, ఉపాధి కల్పన అధికారి ఎ.వందన, కార్మిక శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, డి సి పి ఓ శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సభకి ముమ్మర ఏర్పాట్లు

* సభా స్థలిని పరిశీలించిన.. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

హుజూర్ నగర్ మార్చి25( సమయం న్యూస్): హుజూర్ నగర్ పట్టణంలో ఉగాది పర్వదినాన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా సన్న బియ్యం పంపిణి కార్యక్రమానికి ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం హుజర్ నగర్ పట్టణంలో ముఖ్యమంత్రి గారి సభా ఏర్పాట్లను జిల్లా ఎస్పి నరసింహ తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సభా జరిగే ప్రాంగణం పరిశీలిస్తూ హెలిప్యాడ్ దిగే వద్ద విద్యుత్ స్తంబాలు తొలగించి ఆ లైన్ లో ఉన్నా విద్యుత్ సరఫరా ను వేరే రూట్ లో సరఫరా చేయాలని , హెలిప్యాడ్ నుండి సభా వేదిక వరకు అప్రోచ్ రోడ్డును వేయాలని,బారికేడ్లు నిర్మించాలని తెలిపారు.

* వివిపి, అధికారుల పార్కింగ్ లను పరిశీలించారు.

హెలిప్యాడ్ ను, అప్రోచ్ రోడ్డు 27 వ తారీఖు సాయంత్రం లోపు పూర్తి చేయాలని తెలిపారు.ప్రజలు ఎక్కువగా వస్తారు కాబట్టి ట్రాఫిక్ సమస్య లేకుండా పలు చోట్ల పార్కింగ్ స్థలాలను పరిశీలించారు.పార్కింగ్ స్థలాలకి వెళ్లే రోడ్లలో గుంటలు పూడ్చి,రోలింగ్ ద్వారా చదును చేయాలని, దారి పొడువునా ఏమైనా చెట్ల కొమ్మలు అడ్డు వస్తే తొలగించాలని, పార్కింగ్ లో ఫ్లడ్ లైట్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి పార్కింగ్ లో రెండు దారులు తయారు చేయాలని మున్సిపల్ కమిషనర్ కి సూచించారు. తదుపరి హుజూర్ నగర్ ఆర్డీఓ కార్యాలయంలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పట్లపై కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ హెలిప్యాడ్, పార్కింగ్, వి ఐ పిలకు ప్రోటోకాల్,సభవేదిక వద్ద తహసీల్దార్ లకి ఇంచార్జి విధులు కేటాయించామని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎండకాలం కాబట్టి ప్రజలకోసం చల్లని త్రాగునీరు, మజ్జిగ ఏర్పాట్లు చేయాలని ప్రతి సెక్టార్ కి ఎంపిడిఓ /ఎంపిఓ ఇంచార్జి గా ఉంటూ పంచాయతీ సెక్రటరీలను సపోర్ట్ గా ఉంచుకుంటూ గ్రామ పంచాయతీ సిబ్బంది సహాయంతో సభకు వచ్చిన ప్రజలకి త్రాగునీరు, మజ్జిగ అందజేయాలని తెలిపారు. అధికారులు ఐడి కార్డులు ధరించాలని అన్నారు.సమాచార శాఖ ద్వారా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్డీఓ లు శ్రీనివాసులు, సూర్యనారాయణ, తహసీల్దార్లు నాగార్జున రెడ్డి,కమలాకర్, మంగా, జ్యోతి, కవిత, సైదులు, సురేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు లో అదనపు కలెక్టర్ పర్యటన

* పలు ప్రభుత్వ సంస్థల ఆకస్మిక తనిఖీ.



**మహబూబాబాద్ మార్చి25 ( సమయం న్యూస్) :** మంగళవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో తొర్రూరు మున్సిపల్ కార్యాలయం, మండలంలోని వెలికట్టే గ్రామపంచాయతీ, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజ్ లను తస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టంగా ప్రవేశపెట్టిన (ఎల్ఆర్ ఎస్) పథకం ద్వారా ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని, అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, సూచించారు, మిగిలిపోయిన లబ్ధిదారులకు మున్సిపల్ గ్రామపంచాయతీ సిబ్బంది సమాచారం అందించి ఫీజు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు, ఫీజు చెల్లించిన లబ్ధిదారులకు వెంటనే ప్రొసీడింగ్ కాపీలను అందజేయాలన్నారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ స్కూల్ జూనియర్ కాలేజ్ వసతి గృహాలలో డైట్ మెనూ ప్రకారం భోజనం సిద్ధం చేయాలని, సూచించారు, పదవ తరగతి పరీక్షల హాజరయ్యే అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రామపంచాయతీ, మున్సిపల్ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు, మిగిలిపోయిన పెండింగ్ పనులను అంటే సమయంలోగా పూర్తి చేయుటకు క్షేత్రస్థాయిలో సిబ్బంది పనిచేయాలని అన్నారు, ఆస్తి పన్ను నల్ల పన్నులు 100% వసూలు చేసి గ్రామపంచాయతీ, మున్సిపల్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ , సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.






ఇఫ్తార్ పార్టీలో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి



# ప్రేమ్ నగర్ లో పర్యటించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

**అంబర్ పేట, మార్చి 25, సమయం న్యూస్:** అంబర్ పేట డివిజన్ ప్రేమ్ నగర్ లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ గారు ఈరోజు పర్యటించారు. పర్యటనలో భాగంగా బస్తీలో ఉన్న అమ్మవారి గుడి అభివృద్ధి గురించి చర్చించడం జరిగింది. బస్తీల్లో పర్యటిస్తూ ప్రజలను సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. సమస్యలన్నిటిని త్వరలో అధికారుల ద్వారా పరిష్కరిస్తానని చెప్పారు. డ్రైనేజీ, రోడ్డు, విద్యుత్తు సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బస్తి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ప్రభుత్వ పనితీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు



**వెల్దుర్తి మార్చి26, సమయం న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయిందని వెల్దుర్తి బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు వంచ భూపాల్ రెడ్డి మండిపడ్డారు. సోమవారం నాడు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ మాజీమంత్రి నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతుండగా నాకే వినిపిస్తలేదు మీకేం అర్థం అవుతుందని మైక్ కట్ చేయడం పట్ల ఒక మహిళ శాసనసభ్యురాలు ను కించపరచడం అని సభ అధ్యక్షులుగా ఉండి అలా మాట్లాడడం విడ్డూరం అని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రెండు లక్షల రుణమాఫీ ఏ ఊరిలో సంపూర్ణంగా కాలేదని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన *ఆరు గ్యారెంటీలు' 420 హామీలు ఇచ్చి అందులో ఏ ఒక్క హామీ కూడా స్పష్టంగా అమలు చేయకుండా గత ప్రభుత్వాన్ని విమర్శించడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ప్రతి లో పూర్తిగా రుణమాఫీ అయిందని చెప్పడం ఎంతవరకు నిజమో ప్రజలందరికీ తెలుసన్నారు. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి జిరాక్స్ సెంటర్ల చుట్టూ తిరిగి మీ యొక్క సమయాన్ని వృధా చేసుకోవద్దని కాంగ్రెస్ అంటేనే మోసం అనే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క తీరు ఉందని రైతులకు గుర్తు చేశారు. రైతుబంధును పేరు మార్చి గత ప్రభుత్వం 11 సార్లు రైతుబంధు పకడ్బందీగా అమలు చేసి ప్రతి రైతుకు అందే విధంగా గత ప్రభుత్వం చర్యలు తీసుకుంటే ఈ ప్రభుత్వం మాత్రం అక్కడక్కడ కొంతమందికే రైతుబంధు ఇచ్చి అందరికీ రైతుబంధు అందుతుందని చెప్పడం చాలా సిగ్గుచేటని ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గత ప్రభుత్వం రైతులు వడ్డీలకు రుణాలు తెచ్చి అప్పుల పాలు కావద్దని రైతుబంధు పథకాన్ని తీసుకువస్తే ఈ ప్రభుత్వం మాత్రం రైతులను మోసం చేసిందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అనేక ఇబ్బందులకు గురైన రాష్ట్రాన్ని 10 సంవత్సరాల్లో అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు స్వర్ణ యుగంగా ఉన్న రాష్ట్రాన్ని పెట్టుబడులు రాకుండా మన రాష్ట్రం పరువు మనమే తీసుకునే విధంగా ప్రతిసారి ముఖ్యమంత్రి రాష్ట్రం గురించి గొప్పగా చెప్పాల్సింది పోయి పదేపదే అప్పుల రాష్ట్రమని చెప్పుకుంటూ రాష్ట్రం ప్రతిష్టను దిగజారుస్తున్నారు అని అన్నారు. స్వయాన ముఖ్యమంత్రి ఇలా మాట్లాడడం వల్ల రాష్ట్రానికి పరిశ్రమలు రావడం లేదని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ గత ప్రభుత్వం డిఏలు ఇవ్వలేదు మేము రాగానే అన్ని డిఏలు ఇస్తామని ప్రగాల్భాలు పలికి, బడ్జెట్ ప్రతిలో డిఏల ముచ్చటనే తీయకుండా ప్రభుత్వ ఉద్యోగులను మోసం చేయడమే అని అన్నారు.



## హైమద్ నగర్ లో పర్యటించిన అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్

**అంబర్ పేట, మార్చి, 25 సమయం న్యూస్:** హైమద్ నగర్ లో పర్యటించిన అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానిక బస్తి ప్రజలతో కలిసి పర్యటించి హైమత్ నగర్లో లోప్రెషర్ తో మంచినీరు సరఫరా అవుతుండడం వేసవికాలం కావడంతో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతుండడం గమనించి వెంటనే సంబంధిత అధికారులకు సిబ్బందికి తెలియజేసి సత్వరం సమస్యని పరిష్కరించాలని, వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని లో ప్రెషర్ నీటి సమస్య లేకుండా చూడాలని తెలియజేశారు, అలాగే పటేల్ నగర్ లో నూతన డ్రైనేజ్ పైప్ లైన్ పనులను పరిశీలించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన పూర్తి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రంగు సతీష్ గౌడ్, మహేష్ ముదిరాజ్, బాలరాజు గౌడ్, అజార్, పాషా,సంతోష్ చారి, స్థానిక బస్తీ ప్రజలు నిర్మల, మాధవి, జ్యోతి, సరిత, సుశీల చాంద్,వెంకటయ్య,అన్వర్ అజీమ్, సుల్తానా, యనుస్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ దవాఖానాల్లో ప్రసవాలు పెంచేందుకు కృషి చేయాలి

* **రోజూ వారి మెనూని పక్కాగా అమలు చేయాలి**
* **శివంపేట్ మండల కేంద్రంలో పీహెచ్. సీ , కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని కలెక్టర్ పరిశీలన**
* **మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

శివంపేట్ మార్చి 25, (సమయం న్యూస్) : శివంపేట్ మండల కేంద్రం లోని ప్రభుత్వ దవాఖానాల్లో ప్రసవాలు పెంచేందుకు వైద్యులు, వైద్య సిబ్బంది కృషి చేయాలని, రోజువారి మెనూను పక్కాగా అమలు చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. మెదక్ జిల్లా శివంపేట మండలం లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని మంగళవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా శివంపేట మండలంలో దవాఖానలోని ఓపీ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. ప్రతి నెలా ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్ లలో అవుతున్న ప్రసవాల పై వివరాలు. కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు గర్భిణులు ప్రభుత్వ దవాఖానలకు వచ్చేలా అవగాహన కల్పించాలని వివరించారు. ఆసుపత్రిని ఎల్లవేళల పరిశుభ్రంగా ఉంచాలని, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ అందుబాటులో ఉండాలన్నారు., పురుషుల వార్డ్ లను కలెక్టర్ సందర్శించి రోగులను పలకరించారు. ఎలా ఉన్నారు, ఎక్కడినుండి వచ్చారు, వైద్యం అందుతున్నదా, డాక్టర్ లు వస్తున్నారా, రోజులో ఎన్ని సార్లు వస్తున్నారు,.ఆసుపత్రిని ఎల్లవేళల పరిశుభ్రంగా ఉంచాలని, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ అందుబాటులో ఉండాలన్నారు, అనంతరం మండలంలో కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు ముందుగా విద్యార్థులకు అందుతున్న మెనూ పరిశీలించి స్టోర్ రూమ్ లో పప్పు దినుసులు, కూరగాయలు నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేయాలని, నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా అనుసరించాలని, సమయానుగుణంగా రుచికరమైన పోషకాహారాన్ని విద్యార్థినిలకు ఇవ్వాలని, ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ లను తనిఖీ చేసి, సమయపాలన ఖచ్చితంగా పాటించాలని సూచించారు, అనంతరం తరగతి గదులలో విద్యార్థినిల విద్య సామర్థ్యాలను ప్రశ్నలతో జవాబులతో పరీక్షించారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, విద్యకు ప్రాధాన్యత ఇవ్వడంతో సమాజం బాగుపడుతుందని తెలిపారు. ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు గుణాత్మక విద్యతోపాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. కస్తూరిబా గాంధీ విద్యాలయం పరిశుభ్రతకు, విద్యార్థుల భద్రతకు అధిక ప్రాధాన్యత పై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు సాయి సౌమ్య, కస్తూరిబా గాంధీ విద్యాలయం ప్రిన్సిపాల్ మంజుల, సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**కలుపు మొక్కలు పంట పొలాల్నే కాదు.. పర్యావరణాన్నీ నాశనం చేస్తాయి. పార్థేనియం అనే కలుపు మొక్క కూడా ఇలాంటిదే! ఇప్పటికే అత్యంత కాలుష్య నగరాల్లో ఒకటైన బెంగళూరు వాతావరణం ఈ మొక్క కారణంగా మరింత కలుషితమవడం గుర్తించింది మన్యా గణపతి. పర్యావరణంలోకి అలర్జీ కారకాల్ని విడుదల చేసే దీని మూలంగా చాలామంది పలు శ్వాసకోశ సంబంధిత సమస్యల బారిన పడడం గమనించిన ఆమె.. ఎలాగైనా ఈ సమస్యకు పరిష్కారం చూపాలనుకుంది. ఈ ఆలోచనతోనే ఇటీవలే 'ప్రాజెక్ట్ బ్రీత్' అనే కార్యక్రమానికి తెరతీసిందీ టీనేజర్. దీని ద్వారా బంతిపూలతో ఇటు పర్యావరణాన్ని కాపాడుతూనే.. అటు బెంగళూరు వాసులకు స్వచ్ఛమైన గాలిని అందిస్తూ ఆరోగ్యాన్నీ చేరువ చేస్తోంది మన్య.**





# బంతి పూలతో పర్యావరణ పరిరక్షణ!

**అన్నయ్య మరణంతో..!**

బెంగళూరుకు చెందిన మన్య ప్రస్తుతం 'మల్య అదితి ఇంటర్నేషనల్ స్కూల్'లో హైస్కూల్ విద్యనభ్యసిస్తోంది. ఆమెకు చిన్నతనం నుంచే పర్యావరణమంటే మక్కువ ఎక్కువ. అలాగే సమాజ సేవ చేయాలనీ ఆరాటపడేది. అయితే నిజానికి తనలో సామాజిక స్పృహ పెరగడానికి తన అన్నయ్యే కారణమంటూ ఓ సందర్భంలో పంచుకుంది మన్య.

'మా అన్నయ్య పేద ప్రజలకు సేవ చేయాలని ఎప్పుడూ ఆరాటపడేవాడు. ఖాళీ దొరికితే చాలు.. వాళ్ల దగ్గరికి వెళ్లి వారి కష్టాలు, సమస్యల్ని తెలుసుకునేవాడు. వాళ్లకు చేతనైనంత సహాయం చేసేవాడు. అయితే అనుకోకుండా 2021లో పలు ఆరోగ్య సమస్యలతో అన్నయ్య చనిపోయాడు. దాంతో కొన్నాళ్ల పాటు మా కుటుంబమంతా బాధలోనే ఉండిపోయాం. కానీ అదే సమయంలో నాకో ఆలోచన వచ్చింది. అన్నయ్య భౌతికంగా మా మధ్య లేకపోయినా.. ఆయన ఆశయాన్ని బతికిస్తే తనెప్పుడూ మా వెంటే ఉంటాడనిపించింది. ఇదే అన్నయ్య పోయిన కొన్ని నెలల తర్వాత 'ది అనుగ్రహ ప్రాజెక్ట్' పేరుతో ఓ ఎన్జీవో ప్రారంభించేందుకు దోహదం చేసింది..' అంటోంది టీనేజర్.

**ఉచిత భోజనంతో మొదలు!**

ఇలా తన పదిహేనేళ్ల వయసులోనే స్వచ్ఛంద సంస్థను స్థాపించిన మన్య.. ఈ వేదికగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతోంది. తొలుత బెంగళూరు నగర వ్యాప్తంగా పేదవారికి, అవసరార్థులకు పోషకాహారం అందించి మంచి మనసు చాటుకుందామె.





'చదువులోనే కాదు.. సమాజ సేవలోనూ నా తల్లిదండ్రులు నన్ను ప్రోత్సహించారు. నేను స్థాపించిన ఎన్జీవో వేదికగా తొలుత పేదవారికి కడుపు నిండా ఆహారం పెట్టాలని నిర్ణయించుకున్నా. ఈ క్రమంలోనే నా కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ఈ చుట్టుపక్కల ఉన్న గ్రామీణ ప్రాంతాల్ని, మురికి వాడల్ని సందర్శించా. పోషకాహారం ప్యాక్ చేయించి వారికి అందించాం. అంతే కాదు.. స్థానికంగా ఉండే రెస్టరంట్లకు మా సహకారం అందిస్తూ.. వారు ఆ చుట్టు పక్కల ప్రజలకు తక్కువ ధరకు లేదంటే ఉచితంగా నాణ్యమైన భోజనం అందించేలా ఏర్పాటుచేశాం. అలా వేలాది మంది కడుపు నింపగలిగాం..' అంటూ తన ప్రాజెక్ట్ విశేషాలు చెప్పుకొచ్చింది మన్య.

**ఆ మొక్కల నిర్మూలనకు!**

సమాజంలో మార్పు తీసుకొచ్చే దిశగా తన ఎన్జీవో వేదికగా వివిధ కార్యక్రమాలకు రూపకల్పన చేస్తోన్న మన్య.. శారీరక, మానసిక ఆరోగ్యం, వ్యర్థాల నిర్వహణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి.. తదితర అంశాలపైనా దృష్టి సారిస్తోంది. ఈ క్రమంలోనే తన స్నేహితులతో కలిసి నిధులు సమీకరిస్తూ.. ఆయా అంశాలపై అవగాహన కార్యక్రమాలు, వైద్య శిబిరాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, పిల్లల కోసం ప్రత్యేక శిక్షణా తరగతులు.. వంటివి నిర్వహిస్తోందామె. అయితే తన ఎన్జీవో వేదికగా పర్యావరణ పరిరక్షణపైనా దృష్టి పెట్టిన మన్య.. పరిశుభ్రమైన గాలిని బెంగళూరు వాసులకు అందించేందుకు ఇటీవలే 'ప్రాజెక్ట్ బ్రీత్' అనే సరికొత్త కార్యక్రమాన్ని ప్రారంభించింది.




'మన దేశంలో అత్యంత కాలుష్య నగరాల్లో బెంగళూరు కూడా ఒకటి. అయితే ఇక్కడి వాతావరణం విషపూరితమవడానికి ఇక్కడ ఎక్కువగా పెరిగే పార్థేనియం మొక్కలే కారణం. పార్కులు, ఇంటి గార్డెన్లు.. ఇలా ఎక్కడ పడితే అక్కడ ఈ కలుపు మొక్కలు పెరిగిపోతున్నాయి. ఈ విషపూరిత మొక్కల నుంచి వెలువడే అలర్జీ కారకాలు గాలిని కలుషితం చేస్తున్నాయి. ఈ గాలి పీల్చుకోవడం వల్ల ఆస్తమా.. వంటి వివిధ శ్వాసకోశ సంబంధిత సమస్యలొస్తున్నాయి. ఈ విషపూరితమైన గాలి కారణంగానే ఆస్తమా బారిన పడి కొన్నేళ్ల క్రితం మా బంధువొకరు చనిపోయారు. అందుకే ఇక్కడి పర్యావరణాన్ని పరిశుభ్రంగా, గాలిని స్వచ్ఛంగా మార్చడానికి ప్రాజెక్ట్ బ్రీత్‌ని ప్రారంభించా..' అంటోంది మన్య.

**బంతిపూలే ఎందుకంటే?!**

ఇంటా, బయటా పార్థేనియం మొక్కల్ని పూర్తిగా తొలగించి.. వాటికి బదులు బంతిపూల మొక్కల్ని నాటడమే ఈ కార్యక్రమ ముఖ్యోద్దేశం! ప్రస్తుతం ఈ దిశగానే ఇక్కడి కమ్యూనిటీల్లో అవగాహన పెంచుతోంది మన్య.

'ఇంటి గార్డెన్లలో, బయట పార్కులు, రోడ్లకు ఇరువైపులా నాటే మొక్కల్లో బంతి పూల మొక్కలు నాటేలా చూస్తున్నాం. వాతావరణంలో కలుషితమైన గాలిని నిర్మూలించి స్వచ్ఛమైన ఆక్సిజన్‌ను పెంచే శక్తి ఈ పూలకు ఉంది. అంతేకాదు.. మట్టి నాణ్యతనూ ఇది పెంచుతుంది. అందుకే పార్థేనియం కలుపు మొక్కల్ని తొలగించి.. ఆ ప్రదేశంలో బంతి పూల మొక్కలు నాటేలా ప్రజల్లో అవగాహన తీసుకొస్తున్నాం.. ప్రయోగాత్మకంగా కొన్ని నెలల క్రితం పలు చోట్ల మేం చేపట్టిన ఈ ప్రాజెక్ట్ విజయవంతమవడంతో దీన్ని బెంగళూరు వ్యాప్తంగా అమలు చేసే పనిలో పడ్డాం..' అంటోన్న ఈ ఎకో లవర్.. బంతిపూలతో సుమారు 88 శాతం గాలి స్వచ్ఛంగా మారుతుందని చెబుతోంది. ఓవైపు సమాజంలో మార్పు కోసం, మరోవైపు పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తోన్న మన్య.. ఇటీవలే ఐక్యరాజ్య సమితిలో నిర్వహించిన '1M1B Activate Impact Summit'లో భారత్ తరఫున పాల్గొంది. అక్కడా ఈ కలుపు మొక్కల తొలగింపు, తద్వారా ప్రజారోగ్య సంరక్షణ.. తదితర అంశాలపై ప్రసంగిస్తూ అందరిలో స్ఫూర్తి నింపింది. మన్య వక్త కూడా! ఈ క్రమంలోనే టెడెక్స్‌తో పాటు సందర్భాన్ని బట్టి ఆయా వేదికలపై వివిధ అంశాలపై ప్రసంగిస్తుంటుందామె.

# MOVIE TIME

## క్రేజీ ఫోటోలను షేర్ చేసిన షాలిని



**టాకీస్:** షాలిని పాండే తెలుగు, తమిళం, హిందీ సినిమాల్లో నటించి మెప్పించింది. ఈ బ్యూటీ 1993 సెప్టెంబర్ 23న మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో జన్మించింది. జబల్‌పూర్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల నుంచి ఇంజనీరింగ్ పూర్తి చేసిన షాలిని, చిన్నప్పటి నుంచి నటనపై ఆసక్తితో సినిమాల్లోకి వచ్చింది. ఇంజనీరింగ్ చదువుతున్న రెండవ సంవత్సరం నుంచే ఆమె నాటకాల్లో నటించడం ప్రారంభించింది. షాలిని పాండే 2017లో విజయ్ దేవరకొండ నటించిన తెలుగు చిత్రం అర్జున్ రెడ్డి ద్వారా సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఈ చిత్రంలో ఆమె ప్రీతి అనే పాత్రలో నటించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. ఈ సినిమా భారీ విజయం సాధించడంతో షాలినికి విశేష గుర్తింపు లభించింది. తెలుగు మాట్లాడడం రానప్పటికీ, ఈ చిత్రంలో తన పాత్రకు ఆమె స్వయంగా డబ్బింగ్ చెప్పుకుంది. అర్జున్ రెడ్డి తర్వాత షాలిని తెలుగులో మహానటి, 118, ఇద్దరి లోకం ఒకటే, నిశ్శబ్దం వంటి చిత్రాల్లో నటించింది. ఆమె తమిళ సినిమా 100% కాదల్ లో కూడా కనిపించింది. హిందీలో జయేష్‌భాయ్ జోర్దార్, మహారాజ్ చిత్రాలతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. మహారాజ్ చిత్రంలో ఆమె నటన, ముఖ్యంగా రొమాంటిక్ సన్నివేశాల్లో ఆమె నటన ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే షాలిని. రెగ్యులర్ గా తన గ్లామరస్ ఫోటోలను పంచుకుంటూ ఉంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ కొన్ని క్రేజీ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ ఫోటోలు తెగ వైరల్ అవుతున్నాయి.



## ఆ హీరోతో నటించడం ఎంతో అదృష్టం: మాళవిక

**టాకీస్:** తమిళంలో అగ్ర హీరోల సరసన నటించి ప్రతిభావంతురాలైన నటిగా పేరు తెచ్చుకుంది మాళవిక మోహనన్. ఈ భామ తెలుగులో ప్రభాస్ సరసన 'రాజాసాబ్' చిత్రంలో కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ సందర్భంగా ప్రభాస్ మంచితనం, సహృదయతకు తాను ఫిదా అయిపోయానని, ముఖ్యంగా ఆయన ఇంటి నుంచి తీసుకొచ్చే ఫుడ్ అద్భుతమని గతంలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ప్రభాస్‌ను పొగడ్తల్లో ముంచెత్తిందీ భామ. తాజాగా మరోసారి ప్రభాస్ గురించి మాట్లాడింది. ప్రభాస్ వంటి గ్రేట్ పర్సన్‌తో నటించడం తన అదృష్టమని, తన కెరీర్‌లోనే మైలురాయిలా నిలిచే చిత్రమవుతుందని ఆమె ఆనందం వ్యక్తం చేసింది. 'నిజంగా ఈ సినిమా ఛాన్స్ రావడం లక్కీగా ఫీలవుతున్నా. షూటింగ్ అంతా సరదాగా సాగిపోతున్నది. ప్రభాస్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడానికి మించిన ఆనందం ఏముంటుంది? ఈ సినిమాను జీవితాంతం గుర్తుంచుకుంటా' అని ఆనందం వ్యక్తం చేసింది మాళవిక మోహనన్. హారర్ కామెడీ థ్రిల్లర్‌గా రూపొందిన 'రాజా సాబ్' ఈ వేసవిలో ప్రేక్షకుల ముందుకురానుంది.

## మత్తు కళ్లలో మతిపోగొడుతున్న శ్రియరెడ్డి

**టాకీస్:** శ్రియ రెడ్డి.. టెలివిజన్ ప్రెజెంటర్, వీడియో జాకీ గా చేసి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ అమ్మడు ఎక్కువగా తమిళం, తెలుగు సినిమాల్లో నటించింది. అంతే కాదు మాజీ భారత టెస్ట్ క్రికెటర్ భరత్ రెడ్డి కుమార్తె ఆమె . శ్రియ తన నటనా జీవితాన్ని ప్రారంభించే వీడియో జాకీగా పనిచేసింది. ఈ బ్యూటీ 2002లో "సమురాయ్" అనే తమిళ చిత్రంతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. ఆ



తర్వాత తమిళం, తెలుగు, మలయాళ చిత్రాల్లో సుమారు డజను సినిమాల్లో నటించింది. "బ్లాక్" , "తిమిరు", "కంచివరం", "సలార్: పార్ట్ 1 సీజ్‌ఫైర్" లాంటి సినిమాల్లో నటించి మెప్పించింది. ఇక తెలుగులో ఈ భామ మొ దటి చిత్రం "అప్పుడప్పుడు". ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద విజయం సాధించలేదు. ఆతర్వాత "బ్లాక్" చిత్రంలో మమ్ముట్టితో కలిసి నటించడం ద్వారా మలయాళంలో మంచి గుర్తింపు పొందింది. శ్రియ 2008లో నటుడు మరియు నిర్మాత విక్రమ్ కృష్ణను వివాహం చేసుకుంది. విక్రమ్ కృష్ణ ప్రముఖ నిర్మాత రెడ్డి కుమారుడు. అలాగే నటుడు విశాల్ కృష్ణ సోదరుడు. వివాహం తర్వాత ఆమె తన భర్తతో కలిసి సినిమా నిర్మాణంలోకి కూడా అడుగుపెట్టింది. ఇటీవల "సలార్" చిత్రంలో రాధా రామ పాత్రలో ఆమె నటనకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. ఆమె తదుపరి పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ చిత్రంలో కూడా కనిపించనుంది. తాజాగా సోషల్ మీడియాలో కొన్ని ఫోటోలు షేర్ చేసింది ఈ బ్యూటీ.

## నితిన్ సినిమాలో డేవిడ్‌వార్నర్

### వార్నర్‌కు తెలుగు క్లాసులు చెప్పిన శ్రీలీల

**టాకీస్:** ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్‌కు తెలుగు క్లాసులు తీసుకున్నారు నటులు నితిన్, శ్రీలీల. వీరిద్దరు జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'రాబిన్‌హుడ్'. ఈ సినిమాకు వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తుండగా.. మైత్రీ మువీ మేకర్స్ నిర్మిస్తుంది. వెన్నెల కిషోర్, రాజేంద్ర ప్రసాద్, డేవిడ్ వార్నర్, తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం



మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ మూవీ ప్రీ రిలీజ్ వేడుకను ఇటీవల హైదారాబాద్‌లో నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ వేడుకకు క్రికెటర్ డేవిడ్ వార్నర్ ముఖ్య అతిథిగా వచ్చి సినిమా విజయవంతం కావాలని కోరుకోవడంతో పాటు తెలుగులో మాట్లాడి అందరిని అలరించారు. అయితే డేవిడ్ తెలుగులో మాట్లాడటానికి నితిన్, శ్రీలీల ఏ విధంగా సాయం చేశారో చూపిస్తూ.. ఒక ఫన్నీ వీడియోను విడుదల చేసింది చిత్రబృందం. తెలుగు నేర్చుకుంటున్న డేవిడ్ వీడియోను మీరు చూసేయండి.

## పండంటి మగబిడ్డకు జన్మనిచ్చిన అమీజాక్సన్

**టాకీస్:** బాలీవుడ్ నటి అమీ జాక్సన్ మరోసారి తల్లైంది. పండండి మగబిడ్డకు జన్మనిచ్చింది. ఈ విషయాన్ని అమీ జాక్సన్ స్వయంగా సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. బాబుకు ఆస్కార్ అలెగ్జాండర్ వెస్ట్‌విక్ అని పేరు పెట్టినట్లు తెలిపింది. ఈ మేరకు భర్త, బిడ్డతో దిగిన ఫొటోను పంచుకుంది.



ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు, అభిమానులు అమీ జాక్సన్ జంటకు కంగ్రాట్స్ చెబుతూ పోస్టులు పెడుతన్నారు. కాగా, అమీ జాక్సన్ సినిమాల్లోకి వచ్చే ముందు మోడల్‌గా రాణించింది. 2010లో తమిళంలో 'మద్రాస్‌పట్టణం' మూవీతో చిత్రపరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత బాలీవుడ్‌లో ప్రతీక్ బబ్బర్ సరసన 'ఏక్ దీవానా థా'తో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. 2014లో తెలుగులో గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ నటించిన 'ఎవడు' చిత్రంలో నటించింది. ఆ తర్వాత 2018లో సూపర్‌స్టార్ రజనీకాంత్ రోబో 2. చిత్రంతో మరింత గుర్తింపు తెచ్చుకుంది. అలాగే చియాన్ విక్రమ్ 'ఐ'మూవీలోనూ మెరిసింది. ప్రస్తుతం అమ్మడు తెలుగు సినిమాలకు దూరమైంది. గతేడాది ఆగస్టులో తన ప్రియుడు, హాలీవుడ్ నటుడు ఎడ్ విస్ట్‌విక్‌ను రెండో వివాహం చేసుకుంది. దక్షిణ ఇటలీలోని 16వ శతాబ్దం నాటి కాస్టెల్లో రోకో కోటలో ఆమె ఎడ్ వెస్ట్‌విక్‌ను మనువాడింది. అమీజాక్సన్ గతంలో జార్జ్ పనయోట్టు అనే బిజినెస్‌మెన్‌తో ప్రయాణం నడిపి.. 2019లో ఎంగేజ్‌మెంట్ చేసుకున్న విషయం తెలిసిందే. ఆ తర్వాత పెళ్లి కాకుండానే ఓ బిడ్డకు జన్మనించింది. వీరి ప్రేమ ఎక్కువ కాలం నిలువలేదు. చివరకు 2022లో పనయోట్టుతో తనబంధం ముగిసిందని ప్రకటించింది. అప్పటి నుంచి కుమారుడు ఆండ్రెస్‌తో ఒంటరిగానే ఉంటూ వచ్చింది. ఆ తర్వాత అమీ జాక్సన్ హాలీవుడ్ స్టార్ వెస్ట్‌విక్‌తో ప్రేమలో పడింది.

## సింగర్ దామినిపై నెటిజన్ సీరియస్..

### తెలుగు గాయకుల పరువు తీస్తున్నావ్..

**టాకీస్:** తెలుగు ప్రజలకు సుపరిచితమైన సింగర్ దామిని. బిగ్ బాస్ సీజన్ 7 ద్వారా మరింత పాపులర్ అయ్యింది. హౌస్ లో ఉన్నది తక్కువ రోజులే అయిన తన ఆట తీరుతో ఫేమస్ అయ్యింది. కానీ ఈ షో ద్వారా ఒకింత నెగిటివిటీని మూటగట్టుకుంది. ముఖ్యంగా హౌస్ లో ఆమె డ్రెస్సింగ్ పై విమర్శలు వచ్చాయి. అలాగే ఎక్కువ సమయం వంటగదిలో గడపడంతో వంటలక్క అనే బిరుదు కూడా ఇచ్చేశారు. హౌస్ లో అటు పాజిటివ్.. ఇటు నెగిటివిటీ రెండింటీని సంపాదించుకున్న దామిని.. తక్కువ సమయంలోనే బయటకు వచ్చేసింది. ఎలిమినేట్ అయిన తర్వాత తన పై వచ్చిన ట్రోల్స్ కు గట్టిగానే కౌంటరిచ్చింది. ఆ తర్వాత సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. నిత్యం ఏదోక పోస్ట్ చేస్తూ నెటిజన్లను ఆకట్టుకుంటుంది. తన ప్రైవేట్ సాంగ్స్, ఆల్బమ్స్ చేస్తూ బిజీగా ఉన్న దామిని.. తాజాగా తన ఇన్ స్టాలో ఓ క్రేజీ ఫోటోషూట్ షేర్ చేసింది. అందులో హార్మోనియం పెట్టె పెట్టుకుని చీరలో మరింత అందంగా ఫోటోలకు ఫోజులిచ్చింది. ఈ పిక్స్ నెట్టింట వైరలవు తుండగా.. కొందరు నెటిజన్స్ ఆమె తీరుపై సీరియస్ అవుతూ కామెంట్స్ చేశారు. తెలుగు గాయకుల పరువు తీస్తున్నావ్ అంటూ ఓ నెటిజన్ కామెంట్ చేయగా.. అందుకు తన స్టైల్లో రిప్లై ఇచ్చింది దామిని. వాళ్లెం అనలేదు.. నువ్వే అంటు న్నావ్.. తెలుగు గాయకులం తా బానే ఉన్నారు అంటూ స్ట్రాంగ్ రిప్లై ఇచ్చింది. తెలుగులో అనేక సినిమాల్లో సూపర్ హిట్ సాంగ్స్ ఆలపించింది దామిని. అలాగే పలు ప్రైవేట్ ఆల్బమ్స్ కూడా చేసింది. బాహుబలి సినిమా పచ్చబొట్టేసినా పాటతో ఆమె పాన్ ఇండియా లెవల్లో క్రేజ్ వచ్చింది. రాజమండ్రికి చెందిన దామిని.. చిన్నప్పటి నుంచే శాస్త్రీయ సంగీతం నెర్చుకుంది.



Printed, Published by Mohammed Murthuza. Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD.
PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net
Mobile No. 98660 19778, 89789 60131.